# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 మంగళవారం 11 మార్చి 2025

DIGITAL EDITION


# ఏకగ్రీవానికి లైన్ క్లియర్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు శుభం కార్డ్ పడింది. ఐదుకు ఐదు స్థానాలు ఏకగ్రీవం అయ్యేందుకు, వీలుగా, కాంగ్రెస్, బీఆర్ఎస్ సానుకూల నిర్ణయం తీసుకున్నాయి.పోటీకి అవకాశం ఉన్నా, ఎందుకనో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ, ఏకగ్రీవానికే ఓకే చెప్పాయి. నిజానికి, బీఆర్ఎస్ నుంచి పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలు అటో , ఇటో తేల్చేందుకు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఉభయ పార్టీలకు మంచి అవకాశంగా భావిచారు. ముఖ్యంగా, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్, రెండవ అభ్యర్థిని బరిలో దించి, విప్ జరీ చేస్తుందని అందరూ భావించారు. అయితే, వచ్చిన అవకాశాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ వదులుకున్నాయి.ఉభయ పార్టీల మధ్య అలాంటి లోపాయికారీ ఒప్పందం కుదిరిందో ఏమో కానీ,, గప్ చిప్ గా సర్దుకు పోయారు. ఐదు సీట్లను సర్దేసుకున్నారు. కాగా, ఎన్నికలు జరగనున్న ఐదు స్థానాల్లో, అసెంబ్లీలో ఉన్నసంఖ్యా బలం ఆధారంగా కాంగ్రెస్ పార్టీకి, ఫిరాయించిన ఎమ్మెల్యేల బలంతో కలుపుకుంటే, ఖాయంగా నాలుగు స్థానాలు గెలిచే అవకాశం వుంది. కాగా, కాంగ్రెస్ నాలుగు స్థానాలలో ఒక స్థానాన్ని మిత్ర పక్షం సిపిఐకి వదిలి, మిగిలిన మూడు స్థానాలకు తమ అభ్యర్థులను నిలిపింది.






# రాములమ్మ రీ ఎంట్రీ....

ప్రజా గొంతుక డెస్క్ సీనియర్ నేత, ప్రముఖ సినీ నటి విజయశాంతి రాజకీయాల్లోకి పున:ప్రవేశం అదిరిపోయిందని చెప్పాలి. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన రాములమ్మ%ొ% అప్పట్లో మెదక్ నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు.తర్వాత ఆమెకు అంతగా కలిసి రాలేదు. చాలా ఏళ్ల తర్వాత ఇప్పుడు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఆమెకు అవకాశం దక్కింది. ప్రస్తుతం తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీకి 3 స్థానాలు దక్కగా .. వాటిలో ఓ స్థానాన్ని పార్టీ అధిష్ఠానం విజయశాంతికి కేటాయించింది. పార్టీ మరో ఇద్దరు అభ్యర్థులు అద్దంకి దయాకర్, కెతావత్ శంకర్ నాయక్ లతో కలిసి సోమవారం ఆమె తన నామినేషన్ ను దాఖలు చేశారు. అంతకుముందు తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళి ఆమె నివాళి అర్పించారు.ఈ సందర్భంగా విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిందని ఆమె తెలిపారు. ఎవరినో అడుక్కుంటే తనకు సీటు రాలేదని కూడా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ బీసీ మహిళా నేతగా తనకు పార్టీ అధిష్ఠానం అవకాశం కల్పించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను పోషించిన పాత్రను గుర్తించిన తర్వాతే పార్టీ తనకు ఈ అవకాశాన్ని ఇచ్చిందని కూడా విజయశాంతి తెలిపారు. తన సేవలను గుర్తింపుగానే ఎమ్మెల్సీ టికెట్ తనకు దక్కిందన్న రాములమ్మ%ొ% ఎమ్మెల్సీ సీటు కోసం తాను ఎవరినీ అడగలేదని కూడా తెలిపారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన అధిష్ఠానం%ొ% మంత్రివర్గంలోకి కూడా తీసుకుంటుందో, లేదో తనకు తెలియదని ఆమె ఓ ప్రశ్నకు బదులు ఇచ్చారు.



# 39 సార్లు కాదు 99 సార్లు ఢిల్లీ పోతా..

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. మనోహర్ లాల్ కట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. రీజనల్ రింగ్ రోడ్డు ఇచ్చామని మోడీ అన్నారని.. అదే ఇవ్వమని అంటున్నామన్నారు. జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోందని.. కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుందని ప్రశ్నించారు.భూసేకరణ అడ్డుకుంటుంది ఈటల, లక్ష్మణ్ అని ఆరోపించారు. ప్రాజెక్టులు ముందుకు వెళ్ళకుండా అడ్డుకుంటుంది రాష్ట్ర బీజేపీ నేతలే అని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేసి గండపిండేరం తొడుగుతానన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 39 సార్లు కాదు 99 సార్లు ఢిల్లీకి వెళ్తానని సీఎం తెలిపారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి రాష్ట్రానికి కావల్సినవి తెచ్చుకుంటానన్నారు.రాష్ట్రానికి కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకొని వచ్చినట్లు తెలిపారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.

# అసెంబ్లీకి కేసీఆర్...

ప్రజా గొంతుక డెస్క్ ఈనెల 12 నుంచి జరిగే బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని కేటీఆర్ స్పష్టం చేశారు. 'బడ్జెట్ ప్రసంగంలో కేసీఆర్ పాల్గొంటారు.ఆయన వచ్చి కాంగ్రెస్ నేతల అబద్ధాలు, దూషణలు పడాలా? ఇలాంటి నేతలున్న సభకు ఆయన రావాల్సిన అవసరం లేదని నా అభిప్రాయం. వీరి స్థాయికి మేం చాలు. ఆయన అవసరం లేదు' అని తెలిపారు. ఈనెల 16 తర్వాత ఫార్ములా ఈ-రేసు కేసులో తనను మళ్లీ విచారణకు పిలుస్తారని పేర్కొన్నారు.మరోవైపు రాష్ట్రంలో భారీ స్కామ్‌కు తెరలేసిందని, టీడీఆర్ బాండ్ల పేరుతో రూ.వేల కోట్లు కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ టీమ్ సిద్ధమవుతోందని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్‌కు చెందిన నలుగురు వ్యక్తులు హైదరాబాద్ లో విచ్చలవిడిగా టీడీఆర్‌లు కొంటున్నారని పేర్కొన్నారు. 'ఫార్ములా ఈ- రేసుకు రూ.45కోట్లు ఖర్చు చేస్తే తప్పు అన్నారు. ఇప్పుడు అందాల పోటీకి రూ.200కోట్లు ఖర్చు చేస్తారట. దీని వల్ల ఏమైనా లాభం ఉందా?' అని ప్రశ్నించారు.






# పవన్ క్రెడిట్ తో చంద్రబాబు సీఎం...

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ తాజాగా.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో ఎన్నికల సమయంలో ఏపీలో ప్రజలకు సుపరిపాలన అందించాలనే టార్గెట్ పెట్టుకుని..టీడీపీ, జనసేన ఒక్కటయ్యాయని అన్నారు. అంతే కాకుండా..ఇప్పుడు చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నారంటే. ఈ క్రెడిట్ అంతా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాన్ కు మాత్రంమే దక్కుతుందని అన్నారు. ఏపీలో ఎక్కడ



కూడా ఓట్లు చీలకుండా.. టీడీపీ, జనసేనలు కలిసి ఎన్నికల బరిలో దిగాయని అన్నారు.మరొవైపు ప్రభుత్వంలో తాము కూడా భాగస్వాములుగా ప్రస్తుతం కీలకపాత్రను పోషిస్తున్నామని అన్నారు. అప్పట్లో పవన్ తీసుకున్న నిర్ణయాలు, త్యాగాలతోనే..ప్రతి ఒక్కర్ని ఒకతాటిపై నిలబడి కూటమిని అధికారంలోకి తెచ్చుకొచ్చామన్నారు. మరొవైపు ఇటీవల పిఠాపురం సీనియర్ టీడీపీ నేత.. వర్మకు ఎమ్మెల్సీ టికెట్ ను టీడీపీ కేటాయిచలేదు. దీనిపై చాలా మంది పిఠాపురంలో వర్మకు .. పవన్ కళ్యాణ్ చెక్ పెట్టారని రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారు



# దాసరి శివ అకాల మరణం

## సంతాపం తెలిపిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 10, కొండమల్లేపల్లి.కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన దాసరి కొండలు కుమారుడు దాసరి శివ అకాల మరణం చెందిన ఘటన గ్రామస్థులను శోకసంద్రంలో ముంచింది. ఈ విషాదకర సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ,టిపిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ఆయన నివాసానికి చేరుకుని దాసరి శివ పార్థివ దేహానికి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికీ మనోధైర్యాన్ని అందించిన డాక్టర్ వేణుధర్ రెడ్డి, ఏ విధంగైనా సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ పంది రుద్రమ శ్రీను, పంగ శంకర్, శవ్వ మదర్, ఎదుల ఎల్లయ్య, యేకుల అంబేద్కర్ యేకుల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి

## పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి





ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ చేసిపేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సహకారం అవుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారుదుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంలో మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెల్లకూడదని సూచించారు ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు, బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొ

# మార్చి 25న ప్రాంతీయ తపాల పెన్షన్ అదాలత్..

## ఎల్ సైదా నాయక్ ఎ.యస్.పి గద్వాల,

గద్వాల జిల్లా ప్రతినిధి 10మార్చి( ప్రజా గొంతుక):గద్వాల్ పట్టణం ఈ నెల మార్చి 25 వ తారీఖున వీడిమో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ ప్రాంతీయ తపాల పెన్షన్ అదాలత్ నిర్వహించనున్నట్లు గద్వాల్ అసిస్టెంట్ పోస్టల్ సూప రింటెంటెంట్ ఎల్ సైదా నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు . పోస్ట్ మాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అతను పేర్కొన్నారు. ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణకు చివరి తేదీ ఈ నెల 20వ తారీఖు అని చెప్పారు. హైదరాబాద్ రీజియన్ ప్రాంతం పోస్టల్ ఉద్యోగుల పెన్షన్ విషయాలకు సంబంధించిన ఫిర్యాదులను ది అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయం, హైదరాబాద్ రీజియన్, తెలంగాణ సర్కిల్, డాక్ సదన్, 5వ అంతస్తు, అబిడ్స్, హైదరాబాద్-500001 అనే చిరునామాకు పోస్ట్ ద్వారా ఫిర్యాదులు పంపవచ్చు అని అతను ఒక ప్రకటనలో పోస్ట్ సూపర్డెంట్ ఎల్ సైదా నాయక్ తెలిపారు.




# ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకింగ్ పాయింట్ ప్రారంభం.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 10( ప్రజా గొంతుక): గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు గ్రామంలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకింగ్ పాయింట్ను ప్రారంభించిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంగడి బస్వరాజుఅనంతరంమాట్లాడుతూఇటువంటి ఇండియా పేమెంట్ బ్యాంక్ పాయింట్ మన గ్రామంలో ప్రారంభించినందుకుఅభినందనీయమం





అన్నారు. ఈకార్యక్రమంలోపాల్గొన్ననాయకులుగాజులగంగప్ప,వడ్లవీరేష్,హొటల్నరసింహులు,వడ్లరాఘవేంద్ర,ఆకులశంకర్,మాలపెద్దన్ననరసింహులు,తాజిమ్ ఉల్లి,గోవిందు,జంగం హనుమంతు,అంగడినారాయణ,టైలర్ సురేష్, మాల అప్పన్న, ఎండి,తదితరులు పాల్గొన్నారు.

# జానపద గాన కోకిల అవార్డు గ్రహీత యంగల సుధా కుమారి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమన విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 2025 మహిళా దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా బోనకల్ మండలం కలకోట గ్రామనికి చెందిన యంగల సుధా కుమారి కిభారత విభూషణ్ ఉద్యమ జానపద గాన కోకిల అవార్డునుహైదరాబాద్ రవీంద్ర భారతి లో అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుధా కుమారి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కళ లను నమ్ముకుని కళని జీవనాధారంగా చేసుకుని బ్రతుకుతున్న నన్ను గుర్తించి ఈ అవార్డు నాకు అందించడం చాలా సంతోషంగా ఉంది.మా అమ్మానాన్న ఆశీస్సులు ప్రజల దీవెనలు నాకు ఈ సంవత్సరం అవార్డు వచ్చేలా చేశాయి ఈ సందర్భంగా నాకు చాలా సంతోషంగా ఉందినన్ను ఆదరిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు వివిధ సంస్థలకు నా తరఫున నా కుటుంబం తరఫున అందరికీ మరియు జిసిఎల్ వల్లూరు ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.






# కొంపల్లిలో 2.50కోట్లతోమంజూరైననూతన రోడ్లను

## పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో ప్రజల విన్నపం మేరకు జనవరి 30వ రోజున మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అపర్ణ కాలనీ,నూజివీడు కాలనీ పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడిగా కేవలం 40 రోజులలోనే హెచ్ ఎమ్ డి ఏ నిధులతో 2.50లక్షలతో రాయల్ పార్క్ నుండి నూజివీడు బస్ స్టాప్ వరకు నూతన రోడ్లు మంజురైనా సందర్భంగా ఆయా కాలనీలను పర్యవేక్షించారు.అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ.. కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించారు..కాలనీవాసులు కృతజ్ఞత సభ ఏర్పాటు చేసి పది సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకొని మా కాలనీ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మా కల నెరవేర్చారాని కొనియాడారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందాన్నారు..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మన రాష్ట్రం ఆగం ఐపోయింది అన్నారు..ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చెయ్యాలని చూస్తే సహించేది లేదన్నారు..కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు..కొంపల్లి ప్రజల తరఫున ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కు ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, శివకుమార్ గౌడ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి,గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎర్రోళ్ల కృష్ణ, రాము గౌడ్, ఎత్తిరాజా రావు, కావలి గోపాల్, అంజి ముదిరాజ్, షైక్ ఇబ్రహీం,కాలనీ అధ్యక్షులు నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరమణ,సెక్రటరీ మహేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యపల్లి గ్రామంలో భారత్ విజయోత్సవ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 10నేడు 09/03/2025 నాడు ఐసీసీ చాంపియన్ ట్రోఫీ భారత్ ఘన విజయం సాధించిన సందర్భంలో రొయ్యపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతరం ప్రశాంత్ గౌడ్ తన బృందంతో రొయ్యపల్లి లో విజయోతవ సంబరాలు పటాకులు కాల్చి భారత విజయానికి సంబరాలు నిర్వహించారు కార్యక్రమలో ఆయన మాట్లాడుతూ భారతదేశం అన్నింటిలో ముందంజలో ఉండదని మరియు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నారు క్రికెట్ లోనే కాకుండా భారత్ అన్ని రకాల క్రీడలలో బాగా రాణిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో రొయ్యపల్లి యూత్ అరవింద్ పోచి యాదవ్ యాసిన్ అజయ్ సాయి యాదవ్ కృష్ణమోహన్ గౌడ్ రొయ్యపల్లి యూత్ పాల్గొన్నారు








# నిరుపేదలకు ఆర్థిక భద్రత నిచ్చేది సీఎం సహాయనిధి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆదేశాల మేరకు నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు హాజరై 21 లక్షల 46 వేల రూపాయల విలువగల 57 సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపదల్లో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భద్రతను ఇస్తుందన్నారు. ఆర్థికంగా సతమతమైతున్న నిరుపేదలకు కాస్త ఉపశమనం కల్పించేందుకు సీఎం సహాయనిది చెక్కులను నేడు లబ్ధిదారులకు అందజేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి అందే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మహమ్మద్ రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పోలే శ్రీకాంత్, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, సంపత్ గౌడ్, తెలంగాణ సాయి, యేసు, సుధాకర్, నదీమ్ రాయ్, దుర్గా రావు, మహిళ నాయకురాలు సంధ్య లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మహిళలుఅన్నిరంగాల్లోముందుండాలి సావిత్రిబాయి పూలే వర్ధంతి....

ఐద్వా పట్టణ కార్యదర్శి -భూతం అరుణకుమారి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ జిల్లా:మార్చి:10

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి మాట్లాడుతు అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ రోజు నల్గొండ పట్టణంలోని సావిత్రిబాయి వర్ధంతి జరుపుకోవడం జరిగింది. మహిళలు కాలినడక నుండి ఇప్పుడు విమానం నడిపే వరకు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారు. మహిళలు ప్రస్తుతం ఎక్కడ రాజీ పడకుండా మన లక్ష్యం వైపు సాగుతూనే ఉండాలని బతుకు బాటను వేసుకొని రంగవల్లి నైపుణ్యమే కాకుండా రాజకీయ చైతన్యం పెంచుకోవాలని నేటి ఆధునిక సమాజానికి అంది వచ్చిన అద్భుత సాంకేతిక సాధనం సోషల్ మీడియా యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ ఇలా ఒకటి రెండు కాదు లెక్కకు మించిన ప్లాట్ఫామ్స్ అందుబాటులోకి వచ్చాయి. ఫలితంగా ఇంటి విషయాల నుండి ప్రపంచ రాజకీయాల వరకు అన్ని క్షణాల్లోనే మనకు అందుబాటులో ఉంటున్నాయి అయితే సోషల్ మీడియాలోని మంచినే ఎంచుకుంటే అదో అవకాశం హింస ద్వారా కానీ చెడును ఎంచుకుంటే మాత్రం అది విషవలయం ఇప్పుడు ఆ మంచి చెడుల విచక్షణ లోపించడమే ఆందోళనకరంగా మారింది. ఇతరుల జీవితాలపై విచక్షణాలేని విశ్లేషణలు అర్థంపర్థం లేని వ్యాఖ్యానాలు చేసే ప్రబుద్ధులు కొందరైతే ఎవరికి వారు తమ ఆనందాన్ని పంచుకున్న దీనికి విపరీత అర్థాలు తీసి అసభ్యకరమైన కామెంట్లు చేసే నీచులు మరికొందరు ఇది ప్రస్తుతం ఓ ధోరణిగా ప్రబలిపోవడం మనుషుల్లో ఒక విపరీతంగా మారిన సోషల్ మీడియా వేదికగా ఉంది.డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్ ష్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ దెండం పెల్లి సరోజ, ఉమా మహేశ్వరి,మమత తదితరులు పాల్గొన్నారు.




# ప్రణయ్ హత్య కేసులోన్యాయ గెలిచిందినల్గొండ జిల్లా కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

## కుల దురహంకారులకు కనువిప్పు కలగాలిప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి

## కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా: మార్చి:10 2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు. పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం స్వాగతించింది ..ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు అన్నారు సోమవారం నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా ఆయన నల్గొండ లో మీడియాతో మాట్లాడారు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అధ్యక్షులు కొండేటి శ్రీను మరికొంత జిల్లా నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాళ్ళ ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కేవీపీస్ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు.ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు రాష్ట్రంలో 128 కుల దృహంకార హత్యలు జరిగాయన్నారు నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు నాడు మారుతిరావుకు మద్దతుగా అంతకులకు అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరి ని ఖండించాలన్నారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ఆయన కోరారు ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరఫున ఉన్న బంధువులు గాని కిరాయి హంతకులు గాని ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం ఉందన్నారు జిల్లా పోలీసులు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు ఈ పోరాటంలో మొదటి నుంచి కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాడు ప్రణయ్ డెడ్ బాడీతో సుమారు 24 గంటలపాటు పోరాటంలో ప్రముఖంగా నిలబడిందన్నారు అమృత కు అండగాఢిల్లీ నుంచి పార్లమెంటు సభ్యులను రప్పించిందన్నారు తమిళనాడులో కుల దురహంకార హత్యకు గురైన ఆ పోరాటంలో గెలిచిన కౌసల్య ను అమృతకు భరోసాను ఇప్పించడం జరిగిందన్నారు ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు పోలీసులకు మీడియాకు కేవీపీఎస్ తో పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాలకు కెవిపిఎస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రెమిడాల పర్శరాములు కోడి రెక్క రాధిక గాదే నరసింహ బొల్లు రవీంద్ర కుమార్ వంటేపాక కృష్ణ పెరిక విజయ్ కుమార్, కోడి రెక్క మల్లన్న దైద శ్రీను దొంతలా నాగార్జున దండు రవి వంతెపాక అయోధ్య, కొండేటి సామంత్, శ్యాం, కొండేటి సైదులు. వెంకన్న, రామస్వామిలి జిల్లా నలుమూలల నుంచి కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు





# క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన ఎన్ఎస్పి ఎస్ ఈ వాసంతి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

బోనకల్ మండలం ఆళ్లపాడు మైనర్ వద్దకు ఎన్ ఎస్ పి, ఎస్ ఈ వాసంతి వచ్చి అక్కడ పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూనీటిని వృధా చేయకుండా పొలాలు తడుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూగతంలో ఎప్పుడూ లేని విధంగా ఎన్ ఎస్ పి ఎస్ ఈ స్థాయి అధికారి గ్రామస్థాయికి వచ్చి క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని గమనించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నీటిని విడుదల చేసిన సంఘటన ఆళ్లపాడు మైనర్ రైతులకు దక్కిందన్నారు. పత్రికా కథనాలకు స్పందించిన ఎస్ ఈ వాసంతి ప్రత్యేకంగా ఆళ్లపాడు వచ్చి రైతులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా సకాలంలో తమ పంటలను కాపాడాలని ప్రాదేయపడిన రైతుల కోరిక మేరకు స్పందించిన ఎస్ ఈ పాలేరులో కొంతమేరకు నీరు వచ్చిన తర్వాత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నుండి ఆళ్లపాడు మైనర్ కు నీటిని విడుదల చేయించారు అంతేకాకుండా స్థానిక అధికారులతో కలిసి ఆమె ఆళ్లపాడు మైనర్ను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధ్యమైనంతవరకు ఆళ్లపాడు మైనర్ కు నీరు ఎక్కువగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నీరు వృధా కాకుండా ప్రతి రైతు పొలం కు తడివేయాలని సూచించారు.మహిళా అధికారి చొరవకు ప్రత్యేకధన్యవాదాలు.ఆళ్లపాడు రైతులు 40 సంవత్సరాల చరిత్రలో సాగర్ నీటి కోసం అనేక మార్లు తాము రోడ్ ఎక్కినప్పటికీ ఎస్ ఈ స్థాయి అధికారి తమ గ్రామానికి వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేసి రైతులతో మాట్లాడి ప్రత్యేకంగా ఆళ్లపాడుకు నీటిని అందించటం కోసం చర్యలు తీసుకున్న సంఘటన ఏనాడు లేదని బాధిత రైతులు తెలిపారు తాము పడుతున్న ఇబ్బందిని గమనించిన ఎన్ ఎస్ పి ఎస్ ఇ వాసంతి ప్రత్యేకంగా తమ గ్రామ రైతులను కాపాడేందుకు క్లిష్ట పరిస్థితుల్లో నీటి విడుదల చేయించారని అందుకు తామంతా ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆళ్లపాడు రైతులు పారా వెంకట మోహన్ రావు కాలసాని నాగేశ్వరరావు అల్లిక లక్ష్మీనారాయణ అల్లిక కబ్బయ్య మలాది ఉపేందర్ వేముల నరేష్ పారా నారాయణరావు తదితరులు తెలిపారు. తమ పంటల పరిస్థితిని సకాలంలో గమనించి నీటి విడుదలకు స్థానిక డి ఈ తమ్మారపు వెంకటేశ్వర్లు ఏ ఈ పిల్లలమర్రి ఏడుకొండలు ఉన్నతాధికారులకు తెలియజేసి పంటలను కాపాడేందుకు కృషి చేశారని కొనియాడారు.




# జిన్నారం మండలంలో ఘనంగా మైసమ్మ ఎల్లమ్మ తల్లి జాతరలుముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 10

జిన్నారం మండలంలో కట్ట మైసమ్మ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారుగడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో కట్ట మైసమ్మ జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బి ఆర్ స్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ గుమ్మడి దళ ఎక్స్ జడ్పీటీసీ కుమార్ గౌడ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మైసమ్మ తల్లి మా ప్రజలను చల్లగా చూడాలని ఆకాంక్షించారుఇక రాళ్లకత్వలో ఎల్లమ్మ తల్లి జాతరలో హాజరైన ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థించారు అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# కొంపల్లి ఈద్గా పునరుద్ధరణను సత్వరంగా పరిష్కరిస్తా


-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో ముస్లిం సోదరుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రంజాన్ పండుగ లోపు కొంపల్లి ఈద్గాను పునరుద్ధరించాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఆదేశించారు.అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...పవిత్ర రంజాన్ నెల సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ పండుగ లోపు ఈద్గా పనులు పూర్తయి... మీరు అందరూ ఇక్కడే రంజాన్ పండుగ రోజు ప్రార్థనలు చేసేలా కృషి చేస్తానన్నారు.మున్సిపల్ అధికారులు త్వరలోనే పని పూర్తి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, షైక్ ఇబ్రహీం, చాంద్ పాషా,ఖదీర్,మహమూద్,మధర్ మియా, పాషా,జబ్బర్,యాసిన్,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# విగ్ర ప్రతిష్టాపనలో పాల్గొన్న బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 10



ఆర్ సి పురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించబడిన రామాలయం శివాలయం సరస్వతి దేవి ఆలయం తో పాటు జంట నాగులు ధ్వజస్తంభాల ప్రతిష్టాపన మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ క్రతువులో బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజల్లో పాల్గొన్న నాయకులను కార్పొరేటర్ దంపతులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నగేష్ యాదవ్ బొల్లారం మున్సిపల్ నాయకులు సంపత్ రెడ్డి శ్రీధర్ రెడ్డి మల్లేశం భక్తులు తదితరులు పాల్గొన్నారు




# ఆసి పన్ను మరియు నల్లా పన్నుల వసూళ్లకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన

హాలియా మున్సిపల్ కమిషనర్....యం రామదుర్గా రెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా: మార్చి:10

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలోని గృహ యజమానులంతా 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందు వలన గృహ యజమానులందరూ మీ యొక్క ఇంటి పన్ను మరియు నల్లా పన్నులు చెల్లించి హాలియ మున్సిపాలిటీ అభివృద్ధి తోడ్పడగలరని తెలియజేశారు.లేని ఎడల మీయొక్క నల్లా కనెక్షన్ తొలగించి మీ యొక్క ఆస్తిని జప్తు చేసి మీ పై చట్ట రీత్యా చర్య తీసుకోబడునని తెలియజేసిన హాలియా మున్సిపాలిటీ కమిషనర్



# నేతాజీ మెమోరియల్ హైస్కూల్లో సావిత్రి భాయ్ పూలే 128 వ వర్ధంతి కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: మిర్యాలగూడ: మార్చి:10

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డులో నేతాజీ మెమోరియల్ హైస్కూల్లో సావిత్రి భాయ్ పూలే 128 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, మరియు ముఖ్య అతిధులుగా బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత మరియు ఎస్ సి జిల్లా అధ్యక్షులు చిత్రం ఉమా,బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్ హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వారీ సేవలను గుర్తు చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బిమ్లా నాయక్, ఉపాధ్యాయులు అలివేలు,నూరి, సునీత కళ్యాణి జబీన్ శామ్యూల్, వసంత, శోభ ,సత్యం సైదమ్మ విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో సావిత్రి భాయ్ పూలే 128.వ వర్ధంతి.

బహుజన లెఫ్ట్ ఫ్రంటూ ఆధ్వర్యంలో వేడుకలు కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సావిత్రి భాయ్ పూలే 128వ వర్ధంతిని పురస్కరించుకొని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) కామారెడ్డి జిల్లా పక్షాన సావిత్రమ్మ పూలే విగ్రహానికి బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు జబ్బర్ నాయక్, వడ్ల సాయి కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు జబ్బర్ నాయక్ మాట్లాడుతూ"సావిత్రమ్మ పూలే దేశంలో మొట్టమొదటి పంతులమ్మగా చదువుల తల్లిగా పేరుగాంచింది, ఆనాడు బడుగు బలహీన వర్గాలకు చదువును దూరం చేస్తున్న బ్రాహ్మణిజానికి వ్యతిరేకంగా అణగారిన వర్గాలు చదువుకోవాలని ఈ దేశంలో మొట్టమొదటిసారిగా" సత్యశోధక సంస్థ "ఆధ్వర్యంలో సావిత్రమ్మ పూలే, జ్యోతిరావు పూలే గారి ఆధ్వర్యంలో పాఠశాల ఏర్పాటు చేసి చదువు చెప్పడం జరిగింది. సావిత్రమ్మ పూలే స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అనగారిన వర్గాలు విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. సావిత్రమ్మ పూలే, జ్యోతిభ పూలే, అంబేద్కర్, కారల్ మార్క్స్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బిఎల్ఎఫ్ బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రజా సమస్యలపై ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు గంగమని, స్వప్న, చౌక్య ప్రసాద్ లు పాల్గొన్నారు.

# లంబాఢీతల్లులకుపాదాభివందనం

హెూలీ పండుగకు రోడ్లు,షాపులు,రైల్వే. బస్ స్టేషన్ ల వెంట ఎవ్వరు అడగవద్దు...



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 10 మార్చి 2025. మనం ఆడుక్కనేవాళ్ళం కాదు - ఈ ఆఖండ భారతావనికి అన్నం పెట్టేవాళ్ళం,దేశ సంస్కృతి,సాంప్రదాయ, ఆర్థిక స్థితిగతులకు మూల కారకులం..ఆనందానికి ఆడే ఆట అవహేళనలకు అవమానాలకు గురవుతుంది.. ఆడుక్కోవడం మన సంస్కృతి కాదు సాంప్రదాయం అంతకన్నా కాదు...?? మీ బోడ మురళి నాయక్ బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ చెన్నారావుపేట మండలం

# నర్సంపేట నియోజకవర్గంలో బలపడుతున్న బీజేపీ.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 10 మార్చి 2025.



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మరియు నర్సంపేట నియోజకవర్గంలో %ణతీ% గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై యువకులు మరియు పెద్దలు కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీలో చేరికలు జరుగుతున్నాయి. హర్యనాయక్ తండకి (అక్కల్ చెడ గ్రామం) చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు లావుద్య రాజు, లావుద్యా శివ, భాదవత్ సంతోష్,భూక్యా నవీన్, మూడు వెంకన్న,బాధవత్ గణేష్,బాధవత్ వెంకన్న,సంకెళ్ళ ఉప్పలయ్య,కోరే మల్లయ్య,సంతోష్ మరియు తదితరులు నర్సంపేట బిజెపి ప్రధాన కార్యదర్శి %ణతీ%:గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ,పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని , రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధమేరొప్పుల శేఖర్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బీజేవైఎం జిల్లకార్యాదర్షి ఎర్ర రాజు, మురహరీ విజయ్,కాటి హరీష్, కీసరీ సాంబరాజు, పడిదమ్ హరికృష్ణ,కారేడ్ల గణేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట, మైసమ్మ నగర్ బి-బ్లాక్ కు ఎన్నికైన నూతన కమిటీ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని మైసమ్మ నగర్ బి -బ్లాక్ కమిటీ సభ్యులుగా అధ్యక్షులుగా బస్వప్ప , జనరల్ సెక్రటరీగా రవీందర్ రెడ్డి, కోశాధికారి గా శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్, సంతోష్, రాములు, సాయి,ప్రేమ్ లు నూతనంగా ఎన్నికైన సందర్భంగా సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకి శాలవాతో సత్కరించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, బుచ్చి రెడ్డి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఇంగ్లీష్ పరీక్ష. జిల్లా కలెక్టర్.

ప్రజా గొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలలో భాగంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం రోజున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 38 కేంద్రాలలో 8072 మంది విద్యార్థులకు గాను 7921 మంది విద్యార్థులు హాజరు కాగా, 151 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. ఇందులో 6792 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 6683 మంది హాజరు అయ్యారని, 109 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 1280 మందికి గాను 1238 మంది హాజరు కాగా 42 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల్లో ఆనందం- ప్రజా పాలనలో ఇండ్ల కళ సహకారం. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 10 మార్చి 2025.



నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంలో మాట్లాడుతూ, ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని సూచించారు. ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# . ఘనంగా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు.

బీఎస్పీ ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న, గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 10( ప్రజా గొంతుక):

దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల విద్యకు తమ జీవితాలను దార పోసిన మాతృమూర్తులు పూలే దంపతులను బహుజన్ సమాజ్ పార్టీ ధరూరు మండల ప్రధాన కార్యదర్శి దేవన్న అన్నారు. మండల పరిధిలోని సోంపురం గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి వేడుకలనునిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్న వయసులోనే బాల్య వివాహం చేసుకున్న పూలే దంపతులు నిరంతరం బడుగు బలహీన వర్గాల ప్రజల విద్యకు తమ జీవితాలను ధారపోశారని అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని దూరదృష్టతో పూలే దంపతులు ఆలోచించారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పూలే దంపతులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగాఆయనసూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది గోపాల్, రాజేష్, శరణప్ప,అంగన్వాడీఉపాధ్యాయురాలు జగదీశ్వరి, వంట సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.



# కల్మషం లేనిది అమ్మ ప్రేమ..మందకృష్ణ మాదిగ

**ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్**






ప్రజా ఉద్యమ కారునికి జన్మనిచ్చిన లలితమ్మ : జాజుల శ్రీనివాస్ గౌడ్ వెలకట్టలేనిది అమ్మ ప్రేమ : కొలన్ హనుమంత రెడ్డి గొప్ప ఉద్యమకారునికి ఊపిరి లూధినది లలితమ్మ : మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పాల్గొన్న జర్నలిస్టు నేతలు మారుతి సాగర్ విద్యా వెంకట్ ఇస్మాయిల్ ప్రజావాగ్గేయకారుడు ఉద్యమ నేత దరువు అంజన్న మాతృమూర్తి కీర్తిశేషులు లలితమ్మ దశదిన కార్యక్రమం గాజులరామారం డివిజన్ ద్వారక నగర్ లో జరిగింది, ఈ సందర్భంగా పలువురు నేతలు కీర్తిశేషులు కమ్మరి లలితమ్మకు పాటల నివాళి సభలో పాల్గొని లలితమ్మ చేసిన సేవలను కొనియాడారు అమ్మ గొప్పదనాన్ని వర్ణించారు, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కల్మషం లేనిది అమ్మ ప్రేమని నిజాయితీకి మారుపేరు తల్లేనని, తన నిజ జీవితంలో తన తల్లితో జరిగిన కొన్ని సన్నివేశాలని సభకు తెలియజేశారు, దరువు అంజన్న వాస్తవానికి బీసీ సమాజానికి సంబంధించిన కమ్మరి కులంలో పుట్టిన బిడ్డని దరువు అనే ఉద్యమ సంస్థనే తన ఇంటిపేరుగా మార్చుకొని కుల నిర్మూలనకు నాంది పలికారని దరువు అంజన్న గొప్పతనాన్ని కొనియాడారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గొప్ప వాగ్గేయకారుడు,ప్రజా ఉద్యమకారుడు అంజన్నను మన సమాజానికి అందించిన ఖ్యాతి కీర్తిశేషులు లలితమ్మకి దక్కుతుందని ఆయన కొనియాడారు, అమ్మ ఆరుగురు బిడ్డలకు ఒక కొడుకుకు జన్మనిచ్చి ఎంతో కష్టపడి యోగ్యులను చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ దరువు అంజన్న నా సహ ఉద్యమకారుడని తెలంగాణ ఉద్యమ కాలంలో ఎన్నో త్యాగాలను చేశాడని, ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఓయూ జాక్ చైర్మన్గా తెలంగాణ తీసుక రావడంలో క్రియాశీలక పాత్ర అంజన్నది అని ఇంత గొప్ప ఉద్యమకారునికి జన్మనిచ్చిన లలితమ్మ కు ఆయన అశ్రునివాళి అర్పించారు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలాన్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ వెలకట్టలేనిది అమ్మ ప్రేమని అమ్మ ఎంత కష్టపడైనా బిడ్డల యోగక్షేమాలను చూస్తుందని వారు బాధపడితే తట్టుకోలేదని అమ్మ గొప్పతనాన్ని తెలియజేశారు, కీర్తిశేషులు కమ్మరి లలితమ్మకు పాటల నివాళి సాంస్కృతిక స్మృతి సమ్మేళనం పేరున సంతాప సభ జరిగింది ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన పేరొందిన గొప్ప గొప్ప కళాకారులు తమ పాటలచే అమ్మ గొప్పతనాన్ని వివరించి చెబుతూ అందరిని శోకతప్త సముద్రంలో ముంచారు, ఈ స్మృతి సమ్మేళనంలో కళాకారులు గంగపుత్ర నర్సింగ్, కోదారి శ్రీనివాస్,జడల రమేష్, గజ్వేల్ వేణు,నల్గొండ నరసన్న, అల రవి, మానుకోట ప్రసాద్, మోహన్ బైరాగి, నేర్నాల కిషోర్, చక్రాల రఘు, ఆజాద్,షేక్ బాబా, అనువోజు వెంకటేశం, నకరికంటి కిరణ్, పాలమూరు గోపాల్, శైలజ,అంజలి, పేరాల యాదగిరి, జనగామ ప్రతాప్,మాపల్లె శంకర్, వెంకటాచారి,యాకన్న, రమేష్, రాజు, హనుమంతు, బాలు, ప్రవీణ్, డోలక్ చిన్న శివ, ఫ్యాడ్ సంపత్, కీబోర్డ్ నారాయణ, బుల్లెట్ వెంకన్న, కొండ్ర కుమార్, గజ్జల శ్రీనివాస్,సాయిద్, అనిల్ తదితర పాల్గొన్నారు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్, శ్రావణ్, టి యు డబ్ల్యు జే రాష్ట్ర నాయకులు మారుతి సాగర్, సూర్య దినపత్రిక బ్యూరో ఇంచార్జ్ విద్యా వెంకట్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరుమర్తి రాజు,బొట్టు సంజీవరెడ్డి, నర్సింగారావు, రూబెన్, తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ విఠల్, టెమ్జు రాష్ట్ర అధ్యక్షులు ఇస్మాయిల్ భాయ్, సాయి అలేఖ్య సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ అరుణ, వేల్పూరి కామేశ్వరరావు,సత్యం రెడ్డి మల్లారెడ్డి కాలనీ శ్రీరామ్ నగర్ కాలనీ యండమూరి ఎంక్లేవ్ జాస్మిన్ గార్డెన్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు, అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ అన్న,వేణు,సామాజిక బీసీ ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్, నరహరి, జంగిరి ఇందిరా సుధాకర్, తిరుపతన్న, అన్న టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా నాయకులు సుగ్రీవుడు,భూమి శ్రీనివాస్, వి6 లక్ష్మణ్, దిశా భూమన్న, సూర్య నాగరాజ్, ప్రభాకర్, దామోదర్ రెడ్డి, టీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు బాల్ రాజ్, సాయిరాజ్,కుమార్, కూరాకుల నరసింహ, నర్సింగ్ యాదవ్, గుట్ట నర్సింగ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# పాములేరు వాగు కు సీతారామ ప్రాజెక్ట్ కాలువ నీళ్లను వదలాలి

ఎండుతున్న పంట పొలాలకు సాగునీరు అందించాలి సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్
ప్రజా గొంతుక మార్చి 10 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి



పాములేరు వాగు లో సీతారామ ప్రాజెక్ట్ కాలువలో పారుతున్న నీళ్లను వెంటనే వదలాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి తాసిల్దార్ పుల్లారావు.కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మండలం లోని ములకలపల్లి,మాదారం,సత్యం పేట,గొల్లగూడెం,గ్రామాల రైతులు పాములేరు వాగు సాగునీటి పై ఆధారపడి వేసవి పంటలు సాగు చేసుకుంటున్నారని రైతులకు పాములేరు వాగు పూర్తిగా ఎండిపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు.వేల మంది రైతుల పంటలు ఎండి తీవ్రగ నష్టపోతున్నారని వాపోయారు.మండలం లో సీతారామ కాలువ ద్వారా నీళ్లు పారుతుండగా మండలంలో పంటలు ఎండిపోవడం శోచనియమని ప్రభుత్వం దృష్టి సారించి ఎండిపోతున్న పంట పొలాలకు సీతారామ ప్రాజెక్టులో పారుతున్న నీటిని పాములేరు వాగు ద్వారా రైతులకు సాగునీరు అందజేయాలని డిమాండ్ చేశారు.పాములేరు వాగు కు నీటిని వదులటకు మార్గం ఉన్నదని అధికారులు వెంటనే పాములేరు వాగు ద్వారా రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వూకంటి రవికుమార్,నిమ్మల మధు,వర్ష శ్రీరాములు రైతులు వనమా సత్యనారాయణ,రామకృష్ణారెడ్డి,వీరబోజాచారి,సణీత్ కుమార్,చంద్రకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి /
శాయంపేట మార్చి 10 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామంలో గునిగంటి సారంగపాణి మాతృమూర్తి చనిపోగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శాయంపేట మండల మాజీ అధ్యక్షుడు ఆకుతోట సమ్మిరెడ్డి కో-ఆప్షన్ సభ్యులు రేవురి వెంకట్రామ్ రెడ్డి పోరండ్ల చరణ్ లు కలిసి సారంగపాణి కుటుంబానికి 2000/-రూ. ఆర్థిక సహాయం అందచేసి వారి కుటుంబానికి ఎల్లవేళల అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో మాజీ %ఊూజూ% డైరెక్టర్ బోమ్మెన రమేశ్ మాజీ ఉప సర్పంచ్ పల్లె లక్ష్మయ్య మాజీ వార్డు మెంబర్ గాజర్ల శ్రీనివాస్ సీనియర్ నాయకులు శేషాల శ్రీనివాస్, తాత వెంకటరెడ్డి, మాజీ వార్డు మెంబర్ ఏకెల్లి రాజయ్య, నోముల రవి,మడికొండ కుమార్, గద్ద నర్సయ్య, గ్రామ యువకులు ఏకెల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి లో 55 పిర్యాదులు

ప్రజా గొంతుక మేడ్చల్-మల్కాజిగిరి





మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (55) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్డిఒ సాంబశివరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచిందిుఆదాసు విక్రమ్ మాదిగ

**(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:10**

ప్రణయ్ హత్య కేసులో న్యాయం అన్ గెలిచిందని తప్పు చేసే వ్యక్తులపట్ల చెప్పాపెట్టు అని ఇలాంటి వ్యక్తులకు సరైన న్యాయం జరిగిందని ఆదాసు విక్రమ్ మాదిగ అన్నారు..అనంతరం మాట్లాడుతూ..మిర్యాలగూడకు చెందిన బిల్డర్ మారుతీరావు కుమార్తె అమృత, అదే పట్టణానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రణయ్ కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. కానీ తండ్రి మారుతీరావుకు ఇది నచ్చకపోవడంతో ప్రణయ్ ను ఎలాగైనా హతమర్చాలని ప్రణాళిక వేశాడు. అదే అదునుగా సుఫారీ గ్యాంగ్ ను మాట్లాడిసెప్టెంబర్ 14న, 2018న ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఎదుట కత్తులతో నరికి దారుణంగా హతమార్చారు. అప్పట్లో ఇదే విషయం దేశ్యాప్తంగా అట్టుడికిపోయింది. కులసంఘాలు, విద్యార్థి సంఘాల ధర్నాలతో తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రాజకీయ దుమారాన్నిరేపాయి. మిర్యాలగూడలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ప్రణయ్ తండ్రి పెరుమాల్లా బాలస్వామి పిర్యాదు చేశాడు. అప్పట్లో పోలీసులు 8మందిపై కేసు చేసి జైలుకు పంపించారు. అనంతరం కోర్టులో వాయిదాలపై కేసు నడుస్తూ వస్తోంది. పోలీసులు తగిన సాక్షధారాలతో 1600ల పేజీలు కలిగిన చార్జిషీట్ ను కోర్టులో దాఖలు చేశారు. ఏ-1 ఉన్న మారుతి రావు ఆరోగ్యం సహకరించపోవడం, కేసులను ఎదుర్కోలేక తీవ్రమైన ఒత్తిడికి గురై హైదరాబాద్ ఖైరతాబాద్ లో వాసవిభవన్ లోని ఓ గదిలో 2020లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇదే కేసు కోర్టు వాయిదాలపై వస్తూ, సోమవారం ఎస్సీ, ఎస్టీ కోర్టులో ఫైనల్ కు రావడంతో న్యాయమూర్తి రోజారమణి తీర్పు వెలవరించారు. ఏ-1 మారుతీరవావు అప్పటికే చనిపోవడంతో, ఏ-2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష, రూ.1500 జరిమానా, ఏ-3 అస్గర్ అలీ, ఏ-4, అబ్దుల్ బారి, ఏ-5 కరీం, ఏ-6 శ్రవణ్, ఏ-7శివ, ఏ-8 నదీమ్ లకు యావజ్జీవ కారాగార శిక్షణ విధించారు. ఏ-3, ఏ-4కు రూ.10వేలు, ఏ-5-ఏ6 రూ.15 వేలు విధించారు

## లిటిల్ స్కాలర్స్ గ్రామర్ ఒలింపి యాడ్ స్కూల్ విద్యార్థుల జాతీయస్థాయి అవార్డుల ప్రభంజనం

ప్రజా గొంతుక పెబ్బేరు:





పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్నటువంటిలి లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్లి పాఠశాల విద్యార్థులులి ఎయిమ్స్ ఒలంపియాడ్ లో లి జాతీయస్థాయిలో స్కూల్ జోన్ లెవెల్ లిలో అవార్డుల మొత్తాలను మోగించడం జరిగింది. జాతీయస్థాయిలో జ్ఞాపికా రెడ్డి, నిహాల్, చందన, మనోహర్ గౌడ్, ఎం పవన్ కుమార్ అనే విద్యార్థులు స్కూల్ జోన్ స్థాయిలో వివిధ తరగతులకు చెందినటువంటి మరో 20 ర్యాంకులను సాధించడం జరిగింది. ఈ అవార్డులు పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు హైదరాబాద్లి రవీంద్ర భారతి లిలో అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు %దీ%. ప్రభాతి మేడం, పాఠశాల యొక్క ప్రధాన సలహాదారులు ఎం. వెంకటయ్య సారు పాఠశాలకు చెందినటువంటి వారందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రజావాణికి 38 ఫిర్యాదులు

గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 10( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లాలో ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (38) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. వచ్చిన అర్జీలనుపెండింగ్లోపెట్టకుండాఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ.. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గద్వాల జిల్లాఆసుపత్రిసూపరిండెంట్ ని మర్యాదపూర్వకంగా కలిసిన...

పూలమొక్కను అందజేసిన 108 జిల్లా కో ఆర్డినేటర్ %డ% వారి సిబ్బంది.

గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో సూపర్డెంట్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఇందిరా గారిని 108 జిల్లా కో ఆర్డినేటర్ రత్నమయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.గద్వాల ,అలంపూర్ నియోజకవర్గాలలో 108,102 ద్వారా చేపట్టే సేవల గురించి జిల్లా కో ఆర్డినేటర్ రత్నమయ్య తో డాక్టర్ ఇందిర అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇంకామెరుగైన సేవలు అందించాలని 108,102 లో పనిచేసే సిబ్బంది కి సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 108,102 సిబ్బంది శ్రీనివాస్, జహంగీర్ భాష, ఆంజనేయులు,ఈదన్నలు తదితరులు పాల్గొన్నారు.

## సీతా రామ కళ్యాణం కోసం ప్రత్యేకంగా షెడ్ భూమి పూజ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాంధీ బొమ్మ సెంటర్, శ్రీరామ్ నగర్ శ్రీ సీతా రామ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని, భవిష్యత్తులో జరగబోయే సీతా రామ కళ్యాణం నిర్వహణ కోసం ప్రత్యేకంగా షెడ్ నిర్మాణానికి భూమి పూజను వేద మంత్రాల. తో ఘనంగా నిర్వహించారు.మణుగూరు సింగరేణి సంస్థ దాతల సహకారంతో ఈ మహత్కార్యానికి భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి, మంగళ వాయిద్యాల మధ్య భక్తుల సంబురం నెలకొంది. విశేషంగా హాజరైన ప్రజలు, ప్రముఖులు భవిష్యత్తులో జరిగే కళ్యాణోత్సవానికి సన్నద్ధమయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు %డ% భక్తులు తమ్మిశెట్టినరసింహారావువురమాదేవి.చెల్లా నరసమ్మ.ఉపేందర్ ఆర్జీసీ.సింగరేణి ఉద్యోగి వెంకటేశ్వర్లు.నూతినాగరాజు.బత్తులలక్ష్మి.ఎమ్మానదోతిశ్రీనివాస్.రామారావు.వెంకమ్మ.పురం శ్రీను.కళావతి.డి.రమేష్. ప్రజల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సంకల్పబద్ధంగా ఉన్నామని నిర్వాహకులు తెలిపారు.

## మిలియన్ మార్చ్.సాక్షిగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

హైదరాబాద్ మార్చ్ 10 గన్ పార్క్ ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన త్యాగధనులను గుర్తించి వెంటనే ప్రభుత్వం ఉద్యమకారులకు.ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం అమరవీరుల స్తూపం దగ్గర ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో వేలాది మందితో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం చెరుకు సుధాకర్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి ప్రపోల్ రాంరెడ్డి చంద్రన్నప్రసాద్ బత్తుల సోమయ్య సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ అమరుల సాక్షిగా ప్రభుత్వం ఉద్యమకాలను గుర్తించి ఠూర?ఒడ్ రాష్ట్రం తరహాలో ఉద్యమకారులను సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలంతో పాటు 30 వేల రూపాయల పెన్షన్ ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చేపట్టిన కార్యక్రమానికి మద్దతూగా టీ యుఎఫ్ జర్నలిస్టుల ఫోరం ప్రజా సంఘాలు వివిధ సంఘాలుమద్దతు డాక్టర్ చీమ శ్రీనివాస్ బైరాగి మోహన్ రంగారెడ్డి సుదర్శన్ కోతి మాధవి రెడ్డి.అంజలి విజయలక్ష్మి ఏ యాదగిరి డోలక్ యాదగిరి సుజ్జి అరుణ పుష్పలత లక్ష్మీకాంతం లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## నడిగడ్డలో 49శాతంఉన్నఅక్షరాస్యతను 100 శాతానికి ఇప్పించండి.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 10( ప్రజా గొంతుక):




ప్రైవేటు పాఠశాలలో విద్యా హక్కు చట్టం క్రింద 25 శాతం పేదలకు ఉచితంగా సీట్లు ఇవ్వాలి, అధిక ఫీజులు అరికట్టాలిప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థుల చదువు మీద దృష్టి పెట్టకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, చిట్టీ దందాలు, అక్రమ వ్యాపారాలు చేసే వారి మీద చర్యలు తీసుకోవాలిజిల్లా కలెక్టర్ సంతోష్ గారికి వినతిపత్రం అందజేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్పేదలకు 25 శాతం ఉచిత సీట్లు అమలు చేస్తాననీ హామీ ఇచ్చిన కలెక్టర్ జిల్లా కలెక్టర్ సంతోష్ గారితో మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో విద్యలో, అభివృద్ధిలో వెనకబడిపోయిన మా జోగులాంబ గద్వాల జిల్లా ప్రాంతాన్ని ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలనీ, జిల్లా అక్షరాస్యత 49 శాతం నుండి 100 శాతానికి తీసుకువచ్చేందుకు కృషిచేయాలనీ ,డ్రాపౌట్స్అరికట్టాలని, నాణ్యమైన విద్య పేద పిల్లలకు అందే విధంగా చేయాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ విద్యార్థుల మీద దృష్టి పెట్టకుండా సిసిఏస్ నియమాలు అతిక్రమిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, అక్రమ చిట్టి దందాలు,వడ్డీ వ్యాపారాలు పెట్రోల్ బంకులు, వివిధఅక్రమవ్యాపారాలు చేస్తున్నారని అలాంటి వారి మీదా చర్యలు తీసుకోవాలని,అదేవిదంగా విద్య హక్కు చట్టం 2009, సెక్షన్ 12 ప్రకారంగా ప్రైవేటు పాఠశాలలో పేద పిల్లలకు 25% ఉచితంగా సీట్లు వచ్చే అకాడమిక్ ఇయర్ నుండి ఫ్రీ అడ్మిషన్స్ నోటిఫికేషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలుతీసుకోవాలని మాచర్ల ప్రకాష్ వినతి పత్రం అందచేశారు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గారు 25% ఉచితంగా సీట్లు ప్రైవేటు పాఠశాలలో వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.



## అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా లబ్ధి చేకూరుస్తాం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంలో మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెల్లకూడదని సూచించారు ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## ఉస్కిల్ల వెంకట్రాములుకు "డాక్టరేట్" అవార్డు

గౌరవ "డాక్టరేట్" అవార్డు పొందిన స్వచ్ఛంద సేవకులు "ఉస్కిల్ల వెంకట్రాములు" కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ముందుండి గత 10 సంవత్సరాలుగా రాజకీయాల్లో గాని సమాజసేవలో గాని ఎంతోమందికి నిస్వార్థంగా మానవత్వ హృదయంతో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదివేందుకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తూ,యువతకు క్రీడలలో రాణించడానికి ఆర్థిక సాయం చేస్తూ,ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో ముందుండి సేవలందిస్తున్నటువంటి వ్యక్తిని గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు "తమిళనాడు" రాష్ట్రంలోని "ఊటీ" సిటీలో గల "హెచ్,ఎ,డి,పిబిరిసోర్సు సెంటర్ ఫర్ ట్రైబల్ కల్చర్" హాల్లో "ఉస్కిల్ల వెంకట్రాములు"కు గౌరవ "డాక్టరేట్" ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో "గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ" వ్యవస్థాపక చైర్మన్ డా.పి.మన్యుయల్,వైస్ ఛాన్స్ లర్ ఫార్మర్ జడ్జ్ డా.కె.వెంకటేషన్,డైరెక్టర్ డా.ఎం.రామచంద్ర,జాయింట్ డైరెక్టర్ డా.ఆరిఫుద్దీన్, తమిళనాడు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్ కె.సంపత్,ఊటీ ఎమ్మెల్యే.ఆర్.గణేష్, కౌన్సిల్ మైన్మర్ ప్రొఫెసర్.డా.జె.రంగరాజన్, డిప్యూటీ పోలీస్ కమిషనర్ కె.మనోహర్,కోయంబత్తూర్ రిటైర్డ్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రామచంద్రన్,ఇండియా ఎర్త్ క్లాసిక్ విన్నర్ డా. జయ మహేష్,మైన్మర్ డిబియు ఇంటర్నేషనల్ కాలేజ్ చైర్మన్ టిన్ జాన్ క్యావ్,గ్రీన్ వాలే ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ వి.ఆర్.ద్రావీయం,డైరెక్టర్ ఫ్రీన్స్ మార్ హన్,ఇండియన్ ఇంప్రూవ్మెంట్ ట్రస్ట్ జాయింట్ డైరెక్టర్ డా.కె.వలర్ మాతి,ఢిల్లీ పబ్లిక్ ఇంటర్నేషనల్ స్కూల్ సౌత్ ఇండియా డైరెక్టర్ ఎ.రామకృష్ణ, పాండిచ్చేరి పోలీస్ ఎస్పీ డా.ఎన్.రామచంద్రన్,భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ కమిషనర్ డా.కె.సుకుమారా, మరియు జాతీయ,అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# నర్సంపేట లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల

కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య
ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి 200 కోట్లను రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల సాంబయ్య గౌడ్. ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా పేదల విద్య పై చిత్తశుద్ధితో ముందుకు పోతుందని భవిష్యత్ తరాలకు మంచి విద్యను అందించి తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే విధంగా ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేయడానికి 200 కోట్ల చొప్పున,55 నియోజకవర్గాల్లో 1100 కోట్లతో నిధులు విడుదల చేస్తూ జీవో విడుదల చేశారని అన్నారు. ఈ యొక్క నిధుల మంజూరు మొదటి విడత లోనే నర్సంపేట నియోజకవర్గానికి మంజూరు కావడానికి కృషి చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు నర్సంపేట నియోజకవర్గంలో గతంలో ఏనాడు నర్సంపేట నియోజకవర్గం ఇంత పెద్ద ఎత్తున నిధులు ఏ శాసనసభ్యులు తేలేదని అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గతంలో నర్సంపేట నియోజకవర్గంలో మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాల నిర్మాణానికి కృషి చేసి నర్సంపేట నియోజకవర్గం లో పేద బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి పాడుపడ్డారని అన్నారు.

# ఏకాదశి సందర్భంగా విష్ణు దేవాలయంలో ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో శ్రీ ఆదిమహావిష్ణు దేవాలయంలో ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా స్వామివారికి అభిషేకాలు నారసింహ హోమము సుదర్శన హోమము నిర్వహించారు.వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల ప్రతి ఏకాదశి రోజున స్వామివారికి అభిషేకాలు హోమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు దేవాలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయానికి మొదటిసారి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. సాక్షాత్తు తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నామనె అనుభూతి కలిగిందని వారి మాటల్లో తెలియజేయడం జరిగింది. ఇక్కడికి వచ్చేటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు దేవాలయం వారు కల్పించడం చాలా బాగా ఉందని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ ప్రదాన అర్చకులు భాస్కరాయని శ్రీనివాస్ శర్మ ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్ హరి పంతులు దేవాలయ సిబ్బంది బొమ్మ రాములు కుంటి యాదయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ గర్భగుడి కి

## తలుపులను బహుకరించిన దాతలు. గౌటుకుల సంపత్-శ్రీలత.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 10 మార్చి 2025.



వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ గర్భగుడికి తలుపులను సోమవారం దాతలు గౌటుకుల సంపత్-శ్రీలత అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలోని తమ ఇంటి నుండి డీజే ఛప్పులతో ఊరేగింపుగా దేవాలయానికి చేర్చారు.అనంతరం కుటుంబ సభ్యులు గౌటుకుల సంపత్-శ్రీలత, వెంకటేష్-జ్యోతి, వంశీ, తనీష్, ఆధ్యశ్రీలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు శ్రీకృష్ణచార్యులు దాతలను మరియు వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం ఎల్లవేళలా వారి కుటుంబం పై ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దాతల బంధుమిత్రులు గూడ శ్రీనివాస్-సుమలత, నరేష్, రవి, కొమరస్వామి, గ్రామస్తులు తాటికొండ జనార్ధన్, మాజీ ఉపసర్పంచ్ మండలం నరసింహరాములు, కళ్లెపు రాజశేఖర్, బోనాల యాకయ్య, నర్సయ్య, బ్రహ్మయ్యచారి, లింగమూర్తి చారి, గోవింద్, కొమ్మలు, రాజిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాంబండ దేవాలయలో టెంకాయల వేళం

శివరాత్రిని పురస్కరించుకొని హుండీ లెక్కింపు.దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి,కార్యనిర్వాహణాధికారి బాల నరసయ్య.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెలకిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది పండుగ సందర్భంగా జరిగిన టెంకాయల వేలంపాటలో 6,92,000 రూపాయలకు కాకర్ల పాడు వెంకటయ్య దక్కించుకోవడం జరిగింది.మరియు సంవత్సరం టెండరు పెద్ద జాతర చిన్న జాతర మినయించి టెంకాయలు,ప్రసాదం 9,04,000 రూపాయలకు శివప్రసాద్ దక్కించుకోవడం జరిగిందని దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, కార్యనిర్వాహణాధికారి బాల నరసయ్య తెలిపారు. అదేవిధంగా శివ పార్వతుల కల్యాణాన్ని పురస్కరించుకొని దేవాలయం హుండీ లెక్కించారు. అందులో వచ్చిన రూపాయలు ఉండి మొత్తము 2,87,591 లెక్కించడం జరిగిందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మధు బాబు,మరియు దేవాలయ ధర్మకర్తలు,గ్రామ పెద్దలు,అర్చకులు పాల్గొనడం జరిగింది.

# పెద్దగౌని ప్రసాద్ 20వ వర్ధంతి- ప్రసాద్ సేవలు వెలకట్టలేనివి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 10 :



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్ర మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీగా, కీర్తిశేషులు స్వర్గీయ జిన్నారం పెద్దగౌని ప్రసాద్ గౌడ్ శివంపేట గూడూరు గ్రామాలకు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. తన 20వ వర్ధంతి సందర్భంగా ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను గూడూరు పాఠశాలలో చిన్నారులకు పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ, మరియు పాముండ ప్రాథమిక పాఠశాలలో పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసిన ట్రస్టు నిర్వాహకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రసాద అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 10 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,సోమేశ్వర దేవాలయాలం గూడూరు లో నిర్మిస్తున్న నిత్యారాదన నివేదన వంటగదికి ఒక లక్షా పదమూడు వేలు భాగంగా దేవాలయ పూజారి శాస్త్రుల రాజశేఖర శర్మ, కీ.శే.శాస్త్రుల అనంతరామ శర్మ కమారులకు ఈ రోజున 50,000 వేల రూపాయలు అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంజరి కొండల్, అర్జున్, కుమ్మరి భాస్కర్, హనుమంతు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన వనపర్తి వీరభద్రం %ం/శీ% గోపయ్య వ్యవసాయం సరిగా కలిసి రావట్లేదని కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉన్నదని నాకు 68 సంవత్సరాలు వచ్చాయని వృద్ధాప్య పెన్షన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కి ఎండార్స్ చేశారు.పాల్వంచ శ్రీనగర్ కాలనీ ఐదో వార్డుకు చెందిన ప్రజలు శ్రీనగర్ కాలనీలో ఇంతకుముందు రెండువైపులా సిమెంట్ రోడ్డు వేశారని ఈ రోడ్డుల మధ్య కలవర్టర్ నిర్మించలేదని దీనివలన శ్రీనగర్ కాలనీ విద్యార్థులు స్కూలుకు మరియు కొత్తగూడెం వెళ్లే వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపాలిటీ ఏఈ గారు వచ్చి కొలతలు వేసుకొని వెళ్లినారని ఇంతవరకు పని మొదలు పెట్టలేదని రెండు సిమెంట్ రోడ్ల మధ్య కల్వర్టరు నిర్మించాల్సిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు.అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు గ్రామంలో నివాసము ఉంటున్న రైతులు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద భూములు పైన తమకు నష్టపరిహారం కింద ప్రభుత్వం ఇచ్చినటువంటి సొమ్మును గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బ్యాంక్ సిబ్బంది కలిసి షరాసులైన తమను మాయమాటలు చెప్పి పోడు భూములకు పట్టాలిపిస్తాం, కోడి భూముల్లో బోరు వేయిస్తాం వాటికోసం మీరు బ్యాంకుల్లో సంతకాలు చేయాలని నమ్మబలికి, బ్యాంకు వద్దకు తీసుకువెళ్లి, తమకు ప్రభుత్వం ద్వారా వచ్చిన నష్టపరిహారం డబ్బును వారి యొక్క వ్యక్తిగత ఖాతాలకు పదలాయింపు చేసుకున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమ సొమ్మును తమకు ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా ఎస్పీకి ఎండార్స్ చేయడం జరిగింది.బూర్గంపాడు మహా మండలం దుర్గంపాడులో నివాసం ఉంటున్న తోకల నాగులు %ం/శీ% తోకల పిచ్చయ్య (లేటు) బూర్గంపాడు గ్రామంలో సర్వేనెంబర్ 14/1 మూడు ఎకరాల 22 కుంటలు రేగడిగిన ఇనం పట్టా భూమి తన తండ్రి గారైన తోకల పిచ్చయ్య వారి పేరు మీద ఉన్నదని, మా తండ్రి చనిపోయారని, కావున భూమి యొక్క కుల పత్రమును తన పేరు మీదకు మార్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు ఈ సెక్షన్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు.చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న దేగల తిరుపతి %ూ/శీ% మల్లయ్య 20 సంవత్సరాల క్రితం మణుగూరు సమితి సింగారం గ్రామంలో మూడు సెంట్ల స్థలంలో రేకుల కప్పు తోటి ఉన్న ఇంటిని కొనుగోలు చేశానని, ఇప్పుడు ఆ ఇంటి పక్కన ఉంటున్న కొంతమంది దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు, స్థలంలో ఉన్నటువంటి రేకుల ఇంటిని కూల్చి నూతనంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని, ఎందుకు అని ప్రశ్నించగా భయభ్రాంతులకు చేస్తున్నారని దయచేసి యొక్క ఆస్తిని నాకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి, తగు చర్యలు అయితే అధికారికి ఎండార్స్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆర్బిఎల్ ఫ్యాక్టరీ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గొప్ప పారిశ్రమిక వేత్త,జననేత ఆర్బిఎల్ ఫ్యాక్టరీ సీఈవో బుయ్యని శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రోగులకు అభిమానులు పండ్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మందుల శంకర్ మాట్లాడుతూ మానవత్వం చాటుకొని ఎంతో మంది అబాగ్యులకు, నిరుపేదలకు, సహాయం అందించి ఆదుకున్నారని కొనియాడారు. వ్యాపార పరంగా,మరింతగా అభివృద్ధి చెంది జీవితంలో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమా శంకర్,రామచంద్రయ్య, శివయ్య,వెంకటయ్య,అంజలయ్య, లక్ష్మయ్య,రాజు,నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి

/ కైరంకొండ అశోక్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామా గ్రామాలలో సాగునీరు లేక వరి పంటలు ఎండిపోతున్నాయి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యామ్నాయంగా వ్యవసాయానికి వ్యవసాయం సాగుకు రైతులకు సాగునీరు అందే విధంగా చూడాలని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ డిమాండ్ చేశారు.తక్షణమే సాగునీరు అందించకపోతే ఇప్పుడు ఉన్నటువంటి పంట పొలాలు సగానికి పైగా ఎండిపోయే ప్రమాదం ఉంది కాబట్టి దీని మీద ప్రత్యేక దృష్టి ప్రభుత్వం పెట్టాలని కోరుతున్నాము. ఇప్పుడు ఎండిన పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూడాలని ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. వెళ్లిన వరి పంటలను మేకలు ,మేకలు గొర్లు ,బర్లు మేసిన తర్వాత పంటలను చూసిన లాభం ఉండదని కోరుతున్నాను వెంటనే పంట నష్ట నివేదికను ప్రభుత్వానికి అందించి తగు న్యాయాన్ని రైతులకు చేయవలసిందిగా ఆర్డీవో కు ఎమ్మార్వో కి అగ్రికల్చర్ ఆఫీసర్లకు తెలియజేసారు.ఈ సమావేశంలో కంచర్ల గోవర్ధన్ రెడ్డి లగోని పాండు దిండు భాస్కర్ పప్పు వంశీ చింతపల్లి వినయ్ రెడ్డి వికాస్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 10 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తుడైన కావటి రమేష్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా సోమవారం ముదిరాజ్ కులస్తులు మృతుడి ఇంటి వద్దకు వెళ్లి గెల్లే పెద్దమనిషి అయిన బోయిని కుమార్ స్వామి ఆధ్వర్యంలో రమేష్ కుటుంబ సభ్యులకు 8000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సారంగపాణి, ప్రసాద్,సాంబయ్య, సదయ్య, వెంకటేష్, కిషోర్, సతీష్, కిరణ్, రాజ్ కుమార్, రఘు, తిరుపతి, రాజు తదితరులు ఉన్నారు.



# .విద్యార్థులకు 150 ప్లేట్లు వితరణ

గద్వాల జిల్లా ప్రతినిధి( ప్రజా గొంతుక):

విద్యార్థులకు చేదోడు వాదుడుగా ఉంటాం అంటూ..విద్యార్థులకు 150 ప్లేట్లు వితరణ మానోపాడు మండల కేంద్రంలో స్థానిక కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు అందజేశారు . %ా ా జ%.1990-1991 బ్యాచ్ ప్లేట్లను పంపిణీ చేశారు.విద్యార్థులకుఅవసరమైనప్లేట్లనుఅందించినందుకు సంతోషంగా ఉందని పాఠశాల కస్తూర్బా ప్రిన్సిపల్ మేడం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ముందు ముందు చేసి విద్యార్థులకు అండదండలుగా ఉండాలని ఆమె కోరారు. .

# సేవాలాల్ గుడి నిర్మాణానికి విరాళం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 10:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,లింగోజిగూడ తండా గ్రామంలో మాజీ సర్పంచ్ రవి నాయక్ శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి విరాళంగా 1,11,000 వేల రూపాయలు విరాళంగా ఇస్తామని తండా వాసుల సమక్షంలో ఒప్పుకున్నారు. దీనికి తండా పెద్దలు లాలూ, దాసు,బాబు,హెబియా,గోపాల్,మోహన్, రాజు,దుర్గ్య, పాండు,జైసింగ్, శంకర్ యూత్ సభ్యులు మరియు తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ లో జరిగే మిలియన్ మార్చ్ డే కు తరళి వెళ్ళిన తెలంగాణ ఉద్యమకారులు

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి10) సూర్యాపేట ప్రతినిధి:



హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ నుంచి గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వరకు పదివేల మంది తెలంగాణ ఉద్యమకారులతో జరిగే గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే కు సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ ల ఆధ్వర్యంలో సోమవారం తరళి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011 మార్చి 10న సీమాంధ్ర దోపిడి పాలనపై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తి దండెత్తిన రోజు అని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్రలో పోలీస్ బూట్ల చప్పులతో తుపాకి తూటాలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించిన రోజని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఉద్యమకారులకు 30 వేల గౌరవ భృతి ప్రతినెల ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ ఈ కార్యక్రమన్ని తలపెట్టినట్లు తెలిపారు. ఈ మిలియన్ మార్చ్ లో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్, పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ మిలియన్ మార్చ్ కు తరలి వెళ్లిన వారిలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్, కె, యూసుఫ్ షరీఫ్, రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కపాక కృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన గంగయ్య, జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమృనాయక్, జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి శెట్టి అంజయ్య, ప్రధాన కార్యదర్శి భారీ ఖాన్, జిల్లా కార్యదర్శి మన్నన్, మేడ బోయిన ఉపేందర్, తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక పట్టణ అధ్యక్షురాలు గోనె విజయ, ప్రధాన కార్యదర్శి బంటు ఎల్లమ్మ, తండు దేవిక, ఉమా, సునీత, శ్రీలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 10 మార్చి 2025.



కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన వారికి అధిష్టానం గుర్తింపు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ?? ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నియమితులైన విజయశాంతి, అద్దంకి దయాకర్ ,కేతవత్ శంకర్ నాయక్ లకు శుభాకాంక్షలు?? అదేవిధంగా గత 35 సంవత్సరాల నుండి కష్టపడి కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆదుకుంటూ నిరంతరం పార్టీ కోసం పనిచేసిన వ్యక్తి.. మాధవ రెడ్డి అధిష్టానం నుండి మరో అవకాశం ఇవ్వాలని... వరంగల్ ఉమ్మడి జిల్లాలో సీనియర్ నాయకుడు నర్సంపేట ఎమ్మెల్యే మా బాస్ దొంతి మాధవ రెడ్డి గారికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని నా యొక్క విన్నపం కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు..కన్నం సందీప్.( పాపయ్యపేట ).

# తెలంగాణ హెూం శాఖ మంత్రి గా విజయశాంతి..?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో పోరాడిన వ్యక్తులలో కేసీఆర్ తర్వాత మరో వ్యక్తి విజయశాంతి.టిఆర్ఎస్ లో న్యాయం జరగలేదని బిజెపికి వెళ్లారు. బిజెపి రాజకీయాల నచ్చక కాంగ్రెస్ లోకి వచ్చారు. కాంగ్రెసులో సరైన ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారు.ప్రస్తుతం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు.సినిమాలలో పోలీస్ పాత్రలలో ఒదిగిపోయారు.నిజ జీవితంలో హెూం శాఖ మంత్రి అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం క్యాబినెట్ విస్తరణ జరగనుంది. హెూం శాఖ మంత్రిగా విజయశాంతికి అవకాశం కల్పిస్తారని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# తాటికొల్ గ్రామంలో ఇసుక రీచ్ అనుమతిని రద్దు చేయాలి

ప్రజా గొంతుక మార్చ్ 10 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ








బొడ్డు గోపాల్ గౌడ్, పబ్బు సైదులు ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డివో, ఎంఆర్వో ఎంపిడిఓ లకు వినతిపత్రాలుతాటికొల్ గ్రామంలో ఇసుక రీచ్ కు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన్నట్లు తెలిసిందిని,,అట్టి అనుమతిని రద్దు చేయాలనీ దేవరకొండ ఆర్ డి వో, ఎంఆర్ వో, ఎంపీడీఓ లకు వినతిపత్రం ఇస్తున్నామని,గతంలో కూడ 2018లో ఇలాగే టి.ఎస్.ఎం.డి.సి వారు ప్రైవేట్ వ్యక్తికి ఇసుక రవాణకు అనుమతి ఇవ్వగ అప్పుడు గ్రామస్తులు అందరు ఏకమై అడ్డుకోవడం జరిగిందని,, ఆ సందర్భంలో గ్రామంలోని 14 మంది యువకులపై అక్రమ కేసులు కూడ పెట్టడం జరిగిందని,గ్రామం కోసం వారి జీవితాలను పన్నంగా పెట్టి ఆ రోజు పోరాడరని ఇప్పటి వాళ్లు కోర్ట్ చుట్టూ పేసిలని తిరుగుతుడ్రు అని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది...ఇవ్వన్నీ తెలిసిన ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులను సంప్రదించకుండనే, తప్పుడు సర్వేలతో ఇసుక రవాణకు అనుమతి ఇవ్వడం జరిగిందనిబొడ్డు గోపాల్ తెలిపారు...వాగు మీద ఆధారపడి దాదాపు వందల మంది వ్యవసాయం చేస్తున్నరని వారికి జీవనదారమైన వాగులో ఇసుక తరలిస్తే రైతులు రోడ్డు మీద పడడం జరుగుతుందిని వారు తెలిపారు...అలాగే గ్రామ ప్రజల సాగు కి త్రాగు కి ప్రధాన నీటి వనరు అయినా వాగులో ఇసుక రవాణా చేస్తే బుగర్భ జలాలు తగ్గి తీవ్ర కరువు పరిస్థితులు ఎదుర్కోవాలిసి వస్తుందని వారు వాపోయారు...కావున మా గ్రామ ప్రజల గోడు వినాలని ఇసుక రవాణాను వెంటనే నిలిపివెయ్యాలని గ్రామ ప్రజలందరం ప్రభుత్వన్ని కోరుకుంటున్నాం అని బొడ్డు గోపాల్ గౌడ్ తెలియజేసారు...ఈ కార్యక్రమంలో బొడ్డు గోపాల్ గౌడ్, పబ్బు సైదులు గౌడ్, చల్లమల అంజయ్య, జూలూరు బాలనరి, షైక్ సయ్యద్,చల్లమల విజయ్, జూలూరు ధనరాజు, జూలూరు శ్రీను, గౌని యాదయ్య, ఏరుకుల సందీప్, చల్లమల నరేష్, జూలూరు గాంధీ తదితరులు పాల్గొన్నారు...

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ అశోక్ రెడ్డి హెచ్చరించారు.ఆయన తన సిబ్బందితో కలిసి ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి, వాహనాల పత్రాలను పరిశీలించారు.తాగి వాహ నాలు నడుపుతున్న వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.రాంగ్ రూట్లో ప్రయాణాలు నేరమని , వాహనదారులు రాంగ్ రూట్లో దొరికితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు,వాహనాలు నడిపేటప్పుడు మెల్లగా వెళ్లాలని, అతి వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడిన కుటుంబ పరంగా,ఆర్థికపరంగా నష్టపోతారని అన్నారు.వాహనాలు జాగ్రత్తగా నడిపి గమ్యం చేరుకోవాలని వాహనదారులకు సూచించారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాజెక్టు వద్ద ధర్నాను విజయవంతంచేద్దాం.

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 10 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లో మంగళవారం జోగంపల్లి చలివాగు ప్రాజెక్టు కింద సాగులో ఉన్న పంట పొలాలకు నీరు అందకుండా ఎగువ నీటిని పంపి చేసి ఇక్కడి పంట పోలాలు ఎండబెట్టి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని పంపులు ఆఫ్ చేయాలని రైతుల పక్షాన ధర్నా చేపట్టడం జరుగుతుంది ధర్నాను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు ,ఈ ధర్నాకు భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పంట పొలాలకు నీరు అందించడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని అన్నారు మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాటకార్యక్రమం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 10




హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా డిఈఈ సౌమ్య నాయక్ మాట్లాడుతూ రైతులు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందికి ఫోన్ చేయాలని మోటార్ల వద్ద గాని విద్యుత్ లైన్ లలో ఏవైనా సమస్యలున్న విద్యుత్ సిబ్బందికి ఫోన్ చేసి తమ దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో పరకాల ఏఈఈ దేవేందర్ నాయక్, శాయంపేట ఏఈ చందులాల్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిత్రుడుకి ఆర్థిక సహాయం చేసిన తోటి మిత్రులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్ హాలియా: మార్చి:10



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా సిహెచ్ ప్రేమ్ కుమార్ కి ఒక ప్రమాదంలో గాయపడినాడు కావున తోటి స్నేహితులు ఆర్థికంగా ఆదుకోవడం జరిగింది.2004-2005 బ్యాచ్ జిల్లా ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల హాలియా పదవ తరగతి మిత్రులు ఆదుకోవడం జరిగింది.మిత్రుడు ప్రేమ్ కుమార్ మేస్త్రి (సిమెంట్ పని చేస్తూ) జీవనం సాగిస్తున్నారు.. కావున తోటి స్నేహితులు మిత్రుడి బాధ చూడలేక తోటి స్నేహితులు ఆర్థిక సహాయంగా 100 కేజి ల బియ్యం, 20,000 వేల నగదు ఇచ్చి ప్రేమ్ కుమార్ కి ఆర్థికంగా ఆదుకోవడం జరిగింది.ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నేను ఆర్థికంగా లేనందువల్ల నన్ను నా పదవ తరగతి స్నేహితులు ఆదుకోవడం చాలా సంతోషంగా ఉన్నది కావున నా తోటి పదవ తరగతి 2004-2005 మిత్రులకు నా కుటుంబం తరుపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు తక్కెళ్లపల్లి రమేష్ ,విష్ణుమూర్తి,అశోక్ కుమార్,కందుల రామకృష్ణ పాల్గొన్నారు .

# సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలి

టిబిసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణపిళ్ళె తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి ప్రజా గొంతుక న్యూస్,(మార్చి10) సూర్యాపేట:



భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి జనవరి 3న జాతీయ మహిళా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించి నిర్వహించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణపిళ్ళె డిమాండ్ చేశారు. సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయపడే రోజుల్లో ఆమె చదువుకోవడంతో పాటు ఎంతో మంది మహిళలకు అక్షరాజ్ఞానాన్ని అందించి వెలుగులు నింపారన్నారు.సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు నేడు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మట్టిపల్లి మల్లేష్ యాదవ్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హాసేన్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచుకొమ్ముల వెంకట్, బయ్య మల్లికార్జున్, సారగండ్ల వెంకటమ్మ, బత్తుల కౌసల్య, ఏడిండ్ల అశోక్, కొండ ఉపేందర్, కొమ్ము వెంకన్న, వల్దాస్ సుశీల తదితరులు ఉన్నారు.

# సహచర జర్నలిస్టుల మధ్య నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ జర్నలిస్టు గుడుగుల నర్సింగ్ రావు జన్మదిన వేడుకలను తోటి జర్నలిస్టు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత 15 సంవత్సరాలుగా మెట్రో టీవీలో రాణిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ జర్నలిస్టుల ఐక్యతకు ఎంతగానో కృషి చేస్తూ తోటి జర్నలిస్టుకి ఎలాంటి ఆపద ఉన్నా అండగా నిలుస్తూ జర్నలిస్టు సంక్షేమానికి నిరంతరం తన వంతు కృషి చేస్తూ ఎలాంటి సమస్య వచ్చిన కల్మషం లేకుండా ప్రజా సమస్యలపై పోరాడుతూ తన కర్తవ్యంగా వృతిని కాపాడుకుంటూ నీకార్సుగా నిజాయితీగా ప్రజా సమస్యలను వెలికి తీయడంలో పేరుపొందిన జర్నలిస్ట్ నర్సింగ్ రావు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు డప్పు రామస్వామి, డాక్టర్ ఎల్లంపల్లి నర్సింలు, వాసాలా బాలరాజు లతో పాటు వేణుగోపాల్ రెడ్డి, బాలు, మణి,శివ,స్వామి,శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల భవనాల మరమ్మత్తులకై 60 కోట్లువిడుదల

మంజూరు పట్ల రాష్ట్ర కమిటీ హార్షం ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





తెలంగాణ సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ జనవరి 23న సంక్షేమ గురుకుల శాశ్వత భవనాల చిన్నపాటి మరమ్మత్తు పనుల నిమిత్తం 60కోట్ల రూపాయలు విడుదలచేసింది. దీని ఆధారంగా సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి డా.అలగు వర్షిణి ఫిబ్రవరి 13న రాష్ట్రంలోని 109 శాశ్విత భవనాలు గల గురుకులాల్లో రిపేర్ వర్క్స్ ను గుర్తించి వాటికి 60కోట్లను కేటాయించడం పట్ల తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ (టి జి పి ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి కోట లోకేష్ మరియు జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో శాశ్విత భవనాలు గల ఎర్రుపాలెం గురుకులానికి24 లక్షలు బోనకల్లు గురుకులానికి15 లక్షలు వైరా గురుకులానికి 66 లక్షలు నేలకొండపల్లి గురుకులానికి 26 లక్షలు విడుదల చేయడం పిల్లలకు సౌకర్యాలు కల్పించడం పట్ల ప్రభుత్వానికి గలా చిత్తశుద్ధి కనిపిస్తోందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా విద్యార్థుల పరిరక్షణ ఆరోగ్యం కు ప్రాధాన్యత ఇస్తూ భవనాల్లో మరమత్తు పనులను గుర్తించి వాటిని సకాలంలో పూర్తిచేయాలనుకోవడం గొప్ప విషయమన్నారు.అదేవిధంగా దానవాయిగూడెం బాలికల గురుకులంలో మధ్యలో ఆగిన భావన సముదాయాల నిర్మాణముకై 6కోట్ల 50 లక్షలు విడుదల చేయడం వల్ల చాలావరకు గురుకులాల్లో నివాస సమస్యలు తీరుతాయన్నారు. ఈ పనులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగేలా సంస్థ కార్యదర్శి నిర్ణయం తీసుకొని పారదర్శకత పాటించడంపట్ల టి జి పి ఏ జిల్లా కమిటీ స్వాగతిస్తూ ధన్యవాదాలు తెలిపింది.సంబంధిత గురుకులాల ప్రిన్సిపాల్స్ మైనర్ రిపేర్ వర్క్స్ ను సకాలంలో చేసి పిల్లలకు ఉత్తమ సౌకర్యాలు కలుగజేయాలని కోరారు. అంతేకాకుండా పనుల్లో నాణ్యతను పాటిస్తూ అవినీతి జరుగకుండా పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో విద్యార్థుల పట్ల వారి పరిరక్షణ మరియు సానిటేషన్ నివాస గృహాల్లో మరమ్మత్తులు చేయడమే కాకుండా ఇప్పటికే ప్రారంభించి మధ్యలో నిలిచిపోయిన భవనాల ను పునర్నిర్మాణం చేయడం కి ఇంత పెద్ద మొత్తంలో బడ్జెట్ను రిలీజ్ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రి ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా జిల్లాలో అద్దె భవనాల్లో నడుస్తున్న సత్తుపల్లి ముదిగొండ,తిరుమలాయపాలెం,కూసుమంచి తదితర గురుకులాలకు ఎప్పటికప్పుడు భవనాలకు అద్దెను చెల్లించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారుఅంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి గురుకులానికి 16 లక్షలుముల్కలపల్లి గురుకులానికి 56 లక్షలు పాల్వంచ బాలికల గురుకులానికి 37 లక్షలు భద్రాచలం గురుకులానికి 63 లక్షలు విడుదలచేయడం పట్ల ఉమ్మడి ఖమ్మం ఇంచార్జి కోట లోకేష్ హర్షం వ్యక్తంచేశారు. అదేవిధంగా అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల ప్రిన్సిపల్స్ ప్రతినెల మరమ్మత్తుల కోసం బిల్డింగ్ మెయింటినెన్స్ కోసం మంజూరు చేసే నిధులను సక్రమంగా ఉపయోగించాలని కోరారు. అద్దె భవనాల్లో పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పేరెంట్స్ కమిటీ భాగస్వామ్యంతో ప్రిన్సిపల్స్ కృషి చేయాలన్నారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని నిర్లక్ష్యంతో పిల్లల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో టీజీపీఏ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజు జిల్లా కోశాధికారి దర్శి కిరణ్ బోయల నాగరాజు ఎర్రుపాలెం మండల మధిర మండల గూడేటి బాబురావు అధ్యక్షులు బోనకల్ మండల అధ్యక్షులు ఇరుగు పుల్లారావు, కనకపూడి రాము తదితరులు పాల్గొన్నారు.



# వేసవి కాలంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి( ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా గట్టు మండలం లోని ఆలూరు గ్రామంలో పల్లె దవఖాన ఆరోగ్య కేంద్రం దగ్గర వేసవికాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుని వడదెబ్బ నుండి రక్షణ పొందాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ అధికారి అర్పద్దీన్, ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఎండాకాలం వస్తుంది కాబట్టి తమ జాగ్రత్తలు తీసుకోవాలని తమ ఆటపాట మాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. అట్లాగే నీటిని సద్వినియంచేసుకొనివృధాచేయకూడదని ప్రజలకు వివరించారు..ఈ కార్యక్రమంలో రేలారే ప్రసాద్... రమాదేవి.. కేశవులు.. రాహుల్.. భూపతి.. హజరత్.. కృష్ణ.. స్వామి.. పాల్గొన్నారు.

# ప్లాట్ల క్రమబద్ధీకరణలో 25 శాతం రాయితీ పొందండి. హాలియా మున్సిపల్ కమిషనర్ ఎం .రామదుర్గారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్ హాలియా మార్చి10



2020 సంవత్సరంలో 1000 రూపాయలు చెల్లించి ఎల్ ఆర్ ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులకు ప్రభుత్వం 25% రాయితీ కల్పించింది. దీనిని ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోగలరు. అనుమతి లేని లే అవుట్లలోని ఖాళీ ప్లాట్లను రెగ్యుల రైసన్ చేసుకొనుటకు ఈనెల మార్చి 31వ తేదీ వరకు రాయితీ అవకాశం ఉంటుంది. అనుమతిలేని లేఔట్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి ఉండి కానీ వాటికి కూడా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్.ఆర్.ఎస్ రుసుము కూడా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు ఈ అవకాశాన్ని హాలియా మున్సిపాలిటీ లోనీ ఎల్ ఆర్ ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శత జయంతి ఉత్సవాలలో పాల్గొని జయప్రదం చేయండి

బి. దత్తు నాయక్ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ లో .....10,03.2025 సిపిఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కమ్యూనిస్టు పార్టీ చారిత్రక నేపథ్యాన్ని పోరాటాల చరిత్రను కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజా వ్యతిరేక విధానాలను చర్చించడానికి మార్చి 11న జరిగే సెమినార్ ర్యాలీలలో అత్యధిక భారీ సంఖ్యలో ప్రజలు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని బి.దత్తు నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హర గోపాల్, పాశం యాదగిరి హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్, ర్యాలీలో వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిపిఐ కందుకూరు మండల కార్యదర్శి .రాజు, దేవేంద్ర గౌడ్ ,ఎన్ యాదగిరి,బ్రహ్మచారి రమేష్ యాదయ్య అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# ఫాల్గుణ మాసం రెండువ సోమవారం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పవిత్రమైన ఫాల్గుణ



మాసం లో స్థానిక విశ్వనాథ స్వామి ఉదయం 6 గంటల నుండి స్వామి వారికి , అభిషేకము అష్టోత్తర హారతి పూజలు మధ్యాహ్నం గంటల వరకు నిర్వహించబడును కార్యనిర్వాహక అధికారి యం పి లక్ష్మణరావు, ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ తెలిపారు. సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో భక్తులు పాల్గొన్నారు భక్తులు శంభో శంకర మహాదేవా అంటూ అభిషేకం పూజలో పాల్గొన్నారు. ఆలయానికి ప్రతి రోజు భక్తులు వచ్చి పూజలలో పాల్గొన్నారని ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ అన్నారు. అతిపురాతనమైన, మహిమాన్వితమైన శివాలయ దర్శనంతో భక్త కోటికి సర్వం శుభం లాభం కలుగుతుందని, మహా ఆశీస్సులు లభిస్తాయి అభిషేకాల అనంతరం స్వామి వారికి పూలమాలలతో అలంకరణ చేశారు. ఈ పూజలో ఆలయ సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ అన్నాను అభినందనలు శాలువాతో సత్కరించిన దయాకర్

మేడిపల్లి మండలం 10 ఫిబ్రవరి 2025



బోడుప్పల్ న్యూస్ టుడే బీ(ప్రజా గొంతుక ప్రతినిధి మంచినీళ్ళ శ్రీనివాస్ )జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల దయాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకుడుగా, మాల మహానాడు జాతి అధ్యక్షులు గత రెండు సార్లు స్వల్పమెజారిటీ తో ఓడిపోయినప్పటికీ గత ఎలక్షన్లో అధిష్టానం ఆదేశాలనుసారం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వనప్పటికీ అధిష్టానం మాటలకు కట్టుబడి ఉండి మాటలకు కట్టుబడి ఉండి ఎలక్షన్లో స్టార్ క్యాంపెనిగా పనిచేసిన అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా సత్కారించడం జరిగినది . అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఎంతో సంతోషం గా ఉన్నారు.రానున్న రోజుల్లో దయాకర్ ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



# .నర్సంపేట పేద ప్రజలకు విద్యకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి 200 కోట్లు మంజూరు.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 10 మార్చి 2025.నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన : చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు




# ఘనంగా కర్ణాకర్ రావు జన్మదిన వేడుకలు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వి కె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత వెలగపురి కరుణాకర్ రావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన కరుణాకర్ రావు స్వగృహంలో గ్రామస్తులు కేక్ కట్ చేసి బాణాసంచి పేల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాంబాబు రావు, ఎండి సర్వర్, శంకర్ గౌడ్ ,మోహన్ బాబు ,కొండల్ ,శేఖర్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహప్రతిష్టలో పాల్గొన్న హైదరాబాద్ నగర మేయర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి, రామచంద్రాపురం, మార్చి 10,



ఈరోజు విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీ మందుముల లో ఉన్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మింపబడిన రామాలయం,శివాలయం,సరస్వతిదేవి ఆలయం,జంటనాగులు విగ్రహప్రతిష్ఠ మరియు ధ్వజస్తంభం ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొని విగ్రహప్రతిష్ఠ చేసిన ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేషన్ పుష్ప నగేష్ యాదవ్ పలువురు పాల్గొనడం జరిగింది.అనంతరం ఆలయ ప్రాంగణంలో పూలమొక్క నాటడం జరిగింది.

# గోశాలకు భూమి పూజ

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు/జూలపల్లి



జూలపల్లి మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కొత్తకోట శివానంద స్వామి గోశాలకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కొత్తకోట శివానంద ఇక్కడి ప్రజలకు కొత్త కొత్త ప్రవచనాలను తెలియపరిచారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణదాత నల్ల మనోహర్ రెడ్డి కమిటీ సభ్యులు మల్లేశం వెంకటరమణ, వజ్రం రెడ్డి, అనిల్ రమేష్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# అబ్బాపూర్ లో రైతు సదస్సు

ప్రజా గొంతుక ఎలిగేడు/ జులపల్లి




జూలపల్లి మండలం అబ్బ పూర్ గ్రామంలో రైతు వేదిక నందన ప్రాంతీయ పట్టు పరిశోధన శాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు ములుగు జిల్లా ప్రాంత పట్టు పరిశోధన డాక్టర్ వినోద్ కుమార్ పెద్దపెల్లి జిల్లా సెరికల్చర్ అధికారి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతులకు పట్టుపురుగుల పెంపకం కల్పించారు పట్టుపురుగుల పెంపకం ద్వారా తెలిపారు. కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రాంతీయ పట్టు పరిశ్రమ కేంద్ర డాక్టర్ వినోద్ కుమార్ పెద్దపెల్లి జిల్లా సేరికల్చరల్ అధికారి తిరుపతి రెడ్డి, జేడీస్ ప్రెసిడెంట్ దాస్ హార్టికల్చర్ అధికారి, మహేష్, ఏవో ప్రత్యూష, ఏ ఈ ఓ శివాని, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో పొసుపో శ్యాముల్ సుశీల 35వ పెళ్లిరోజు సందర్భంగా వారి పిల్లలు అనురాధ భాగ్యలక్ష్మి సునీల్ - సునీత వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు శామ్యూల్- సుశీల కి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పి.ఎస్.యూ.లు,ఎంఎస్ ఎంఇ ల మధ్య మరింత సహకారం పెరగాలి

పరిశ్రమల డైరెక్టర్ డా.మల్సూర్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-




ప్రభుత్వరంగ సంస్థలు(పి.ఎస్.యులు), సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) మధ్య పరస్పర సహకారం మరింత పెరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ డా.మల్సూర్ పేర్కొన్నారు. పిఎస్ యూలు స్థానిక ఎంఎస్ఎంఇ ల ద్వారా అవసరమైన అవసరమైన ఉత్పత్తులు, పరికరాలను కొనుగోలు చేస్తే ఇరువురూ ప్రయోజనం పొందగలుగుతారని ఆయన తెలిపారు. సోమవారం నాడు ఇక్కడి టూరిజం ప్లాజాలో పిఎస్ యూలు, భారీ పరిశ్రమల కోసం నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఎంఎస్ఎంఇ లు, పిఎస్ యూలు ట్రేడ్ రిసీవేబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్(టీ.ఆర్.ఇ.డి.ఎస్), ప్రభుత్వ ఇ-మార్కెట్ ప్లేస్ (జీవీఎం) పోర్టల్స్ లో తమ సంస్థల పేర్లు, ఉత్పత్తులు, అవసరమైన ఉపకరణాలను నమోదు చేసుకోవడం వల్ల బహిరంగ మార్కెట్లను ఆశ్రయించాల్సిన అవసరం ఉండదని డా.మల్సూర్ సూచించారు. ఎంఎస్ ఎంఇలలో పోటీతత్వం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు. పిఎస్ యూలు, భారీ పరిశ్రమలకు రవాణా ఖర్చులు కలిసి వస్తాయని తెలిపారు. రూ.250 కోట్ల టర్నోవర్ దాటిన భారీ పరిశ్రమలు తప్పని సరిగా ఈ ప్లాట్ ఫామ్స్ లో నమోదు కావాలని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు రూపొందించిందని వెల్లడించారు. నగదు ప్రవాహంలో అంతరాయాలు లేకుండా ఇది ఉపయోగపడుతుందని వివరించారు.ఎంఎస్ ఎంఇ ల ఉత్పత్తులకు రాష్ట్ర పరిశ్రమల శాఖ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ జారీ చేస్తుందని ఆయన తెలిపారు. చెల్లింపుల్లో ఆలస్యం జరుగుతుండటం వల్ల ఇబ్బందులు పడకుండా ఈ ప్లాట్ ఫామ్స్ ఉపయోగపడతాయని వెల్లడించారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమల సాంకేతిక అప్ గ్రేడేషన్ కు ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి వల్ల నైపుణ్యం ఉన్న ప్రతిభావంతులు అందుబాటులోకి వస్తారని చెప్పారు. సదస్సులో బిడిఎల్, ఇసిఐఎల్, మిధాని, ఎఫ్ సిఐ, బిఎస్ ఎన్ఎల్,సెయిల్, మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్. సఫ్రాన్ తదితర వంద పరిశ్రమలు, పిఎస్ యూల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎం1 ఎక్స్ఛేంజ్ సిఇఓ రాయ్ మేథ్యూ, ఇన్ వాయిస్ మార్ట్ నేషనల్ హెడ్ నికితా బోస్, ఆర్ ఎక్స్ ఐఎల్ ప్లాట్ ఫామ్ స్టేట్ హెడ్ వేద్ ప్రకాశ్, మహమ్మద్ జియాదీ (గ్రాంట్ తోర్టన్) రవి వర్మ( జెమ్ పోర్టల్) శ్రీనివాస్ రఘు (ఎపిపిసి), శ్రీనివాసరావు (డీట్), పరిశ్రమ శాఖ ఉన్నతాధికారులు కె.మధుకర్ బాబు, రాజ్ కుమార్ ఓహత్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టీ జి పి ఏ జిల్లా కమిటీ మొదటి వార్షికోత్సవ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఎన్నిక జరిగి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా టీ జి పి ఏ ఎర్రుపాలెం మండల కమిటీ వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మొదటి వార్షికోత్సవ వేడుకలో బాగంగా టీ జి పి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టపింజర చిట్టిబాబు ని అభినందిస్తూ కేక్ కట్ చేసి షాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సగ్గుర్తి ముత్యాల రావు ఎర్రుపాలెం మండల అధ్యక్షులు గుడేటి బాబూరావు ప్రధాన కార్యదర్శి ఇనపనూరి రవికుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గుర్తి మోహనరావు ఉపాధ్యక్షులు ఇనపనూరి నాగేశ్వర్ రావు సహాయ కార్యదర్శి సంగీపు అనిల్ కుమార్ పేరెంట్స్ కమిటీ సభ్యులు ముల్లంగి లాజర్ లు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్

హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి వారు చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు ఈ శిబిరంలో దృష్టిలోపం ఉన్న వాళ్లను గుర్తించి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతున్న తెలియజేశారు. నిరుపేదలైనటువంటి వాళ్లకు ఉచిత కండ్ల ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ యొక్క సదా అవకాశాన్ని దేవలమ్మ నాగవరం గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చదవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆసుపత్రి వారు కోరారు ఈ యొక్క శిబిరము దేవలమ్మ నాగవరం గ్రామం గ్రామపంచాయతీ వద్ద నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క శిబిరము బుధవారం రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించడం జరుగుతుందని ఆసుపత్రి వారు తెలియజేశారు ఈ యొక్క సదవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.




# హద్దు మీరుతున్న ఆర్ఎంపీల వైద్యం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 10 :



వరంగల్ జిల్లా నల్లబెల్లిలో ఆర్ఎంపీల వైద్యం కలకలం సృష్టిస్తోంది. అర్హతకు మించిన వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనే ఆరోపణలు మండలంలో వినిపిస్తున్నాయి. ఇందుకు తాజాగా రుద్రగూడెం కు చెందిన ఓ వ్యక్తికి నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ఓ ఆర్ఎంపీ చేసిన వైద్య ఘటనే సాక్ష్యంగా పలువురు భావిస్తున్నారు. ఆకలి కావడం లేదని ఓ ఆర్ఎంపీ దగ్గరకు వెళ్తే అసలు ప్రాణానికే ముప్పు వచ్చే పరిస్థితి వచ్చిందనే ఘటన ప్రస్తుతం నల్లబెల్లి మండల కేంద్రంలో హాట్ టాపిక్ గా మారిందనేది గమనార్హం. సంబంధిత జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆర్ఎంపీలు అర్హతకు మించిన వైద్యం చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలను ఇలాంటి ఘటనలు రుజువు చేస్తున్నాయని పలువురు భావిస్తున్నారు. కొందరు ఆర్ఎంపీలు చేసే అర్హతకు మించిన వైద్యం వల్ల నిస్వార్థంగా ఈ వృత్తిలో కొనసాగుతున్న ఆర్ఎంపీలకు సైతం మచ్చ వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు సమగ్రమైన విచారణ చేపట్టాలని,అర్హతకు మించిన వైద్యం చేస్తూ యధేచ్ఛగా క్లినిక్ లను నిర్వహిస్తున్న ఆర్ఎంపీలపై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం హుండి లెక్కింపు

4 నెలల 20 రోజుల హుండి ఆదాయం 11,36,599 =00
(పదకొండు లక్షల ముప్పై ఆరు వేల ఐదు వందల తొంబై తొమ్మిది రూపాయలు ) ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో హుండి లెక్కింపు చేయడం జరిగింది.నాగర్ కర్నూల్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ రామేశ్వరమ్మ, చైర్మన్ బీర%శీ% మాధవరెడ్డి, ఈఓ శ్రీనివాస్ రావు, ఎస్సై ఇందిరా,పర్యవేక్షణలో సోమవారం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం హుండి లెక్కింపు ప్రారంభం జరిగింది.ఎస్బిఐ బ్యాంక్ అచ్చంపేట బ్రాంచ్ నందు నగదును జమ చేయడం జరిగిందని ఈఓ శ్రీనివాస్ రావు అన్నారు. ఈ హుండి లెక్కింపు కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పవన్, వెంకటయ్య,దశరదం,మాతృ,వినోద్, తిరుపతయ్య,శేఖర్ రెడ్డి,రామకృష్ణ, సతీష్,జంగయ్య ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్‌లొకేషన్ ఆధారంగా మృతదేహం ఆచూకీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతదేహాన్ని మొబైల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా అధికారులు కనిపెట్టిన ఘటన జూలూరుపాడు మండల తవిసిగుట్ట తండాలో చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.తవిసిగుట్ట తండా గ్రామానికి చెందిన భూక్య నాగేశ్వరరావు (34) కుటుంబ కలహాల కారణంగా ఆదివారం ఉదయం సుమారు 7గంటల సమయంలో ఇంట్లో నుండి వెళ్లిపోయినాడు. కుటుంబ సభ్యులు నాగేశ్వరరావు ఆచూకీ కనుగొనాలని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా జూలూరుపాడు ఎస్సై రవి కేసు నమోదు చేసి, వేగవంతమైన దర్యాప్తు చేయగా నాగేశ్వరరావు లొకేషన్ చింతలతండ గ్రామ శివారు నగల భీముడు గండం గుట్ట పైన ఉన్నట్లు కనుగొన్నారు. పోలీసులు, నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు లొకేషన్ ఆధారంగా గుట్టట పై ఎక్కి చూడగా గుట్టపైన నాగేశ్వరరావు పురుగుల మందు తాగి మరణించినట్లు గుర్తించారు. కుటుంబ కలహాల కారణంగానే తన అన్నయ్య మరణించినాడని మృతుడి తమ్ముడు భూక్య ప్రసాద్ ఫిర్యాదు చేయగా అధికారులు కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఉత్సవాలలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక (పాపన్నపేట, 10 మార్చి)

పాపన్నపేట మండల పరిధిలోని ముద్దాపూర్ గ్రామంలో సోమవారం శ్రీ నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామస్థుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను స్వాగతించి, సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సీతానగరం లో జరుగుతున్న బీరప్ప జాతర ఉత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దాపూర్, సీతానగరం భక్తులతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ నియోజకవర్గానికి ప్రత్యేక వరం గురుకుల పాఠశాల నిర్మాణానికి రూ. 200 కోట్లు

విద్యకు చేయూతనిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి వందనం!
కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా గురుకుల పాఠశాలలకు రూ. 11,000 కోట్లు కేటాయించడం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం అని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, అభినందించారు. షాద్ నగర్ నియోజకవర్గంలో యంగ్ ఇండియా గురుకుల పాఠశాల నిర్మాణానికి రూ. 200 కోట్లు కేటాయించడం హర్షనీయం అని ఆమె పేర్కొన్నారు. అత్యాధునిక సదుపాయాలతో ఈ గురుకుల పాఠశాలలు నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యాభివృద్ధి కోసం చూపుతున్న అంకితభావం ప్రశంసనీయం అని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, పేర్కొన్నారు. “ఈ నిర్ణయం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు కూడా మంచి చదువు పొందే అవకాశం పొందుతారు. విద్యా రంగంలో ఈ మార్పు తెలంగాణ రాష్ట్రానికి గొప్ప గుర్తింపును తీసుకొస్తుంది” అని ఆమె తెలిపారు.



# టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమావేశం



శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 10 (ప్రజాగొంతుక) : చందానగర్ సర్కిల్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ సోమవారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువులను స్వచ్ఛందంగా దత్తత తీసుకొని సిఎస్ఆర్ నిధులతో సుందరీకరణ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, చెరువుల సుందరికరణలో భాగంగా పటేల్ చెరువు , గంగారాం పెద్ద చెరువు ల సుందరికరణ లో భాగంగా న్యాయ చిక్కులు ఏర్పడటంవలన కోర్ట్ పరిధిలో ఉండటం వలన సుందరికరణ పనులకు ఆటంకం ఏర్పడినది అని, పనులలో జాప్యం నెలకొంది అని, త్వరితగతిన న్యాయ వివాదాలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, టీడీఆర్ వంటి అంశాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూసి పనులు త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. కైదమ్మ కుంట చెరువు సుందరికరణకు తోడ్పాటును అందించాలని అన్నారు. అదేవిధంగా రోడ్లు, లింక్ రోడ్లకు ,రోడ్ల విస్తరణ పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక ప్రాసెస్ త్వరితగతిన జరిగేలా చూడాలని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని,స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ,అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల త్వరగా పూర్తయ్యేలా చూడాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసిపి నాగిరెడ్డి, టిపిఎస్ రాకేష్, సర్వేయర్ జగదీశ్వర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు...


ప్రజాగొంతుక(పాపన్నపేట మార్చి 10 )
పాపన్నపేట మండల పరిధిలో దౌలపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరుపుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. మండల కేంద్రమైన పాపన్నపేట లో ఒక పెట్రోల్ పంప్ నిర్మాణం కోసం రెండు జెసిబి లతో తవ్వకాలు జరుపుతున్నారు. సుమారు నాలుగు నుండి ఆరు టిప్పర్ల వరకు రాత్రింబవల్లు నడుస్తున్న కనీసం అటువైపు పోలీస్, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అదే గరీబ్ ఒక ట్రాక్టర్ మట్టి తీస్తే ట్రాక్టర్ సీజ్ చేసే రెవెన్యూ, పోలీస్ అధికారులు ఏమి చేస్తున్నారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడైనా మట్టి తవ్వకాలు జరపాలంటే కచ్చితంగా మైనింగ్ శాఖ తోపాటు రెవెన్యూ అధికారుల పర్మిషన్ తప్పనిసరి. ఇలాంటివి ఏవి లేకుండా పెద్ద ఎత్తున ప్రభుత్వ భూమిని బడ వ్యాపారులు గుల్ల చేస్తున్న సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. ఈ విషయమై పాపన్నపేట తహసిల్దారును వివరణ కోరగా తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని వెల్లడించారు.

# శ్రీ కోట చింతల బసవేశ్వర స్వామి ఉత్సవాలు

ప్రజాగొంతుక,చౌడాపూర్: వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిధిలోని మరికల్,కిష్టంపల్లి అనుబంధ గ్రామాల పరిధిలో వెలిసిన శ్రీ కోటచింతల బసవేశ్వర స్వామి జాతర మహోత్సవాలను అత్యంత అద్భుతంగా,ఆధ్యాత్మికంగా,అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం రోజున తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం,మరికల్ వీరశైవ సమాజం వారిచే అగ్నిగుండం,ఉదయం స్వామివారికి అభిషేకం తదుపరి శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్.నర్సింహారెడ్డి భక్తులకు అన్నప్రసాదాల కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 4 గంటల సమయంలో శకటోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి రాత్రి 9 గంటల సమయంలో పాల ఆశన్న బృందం వారిచే సత్య హరిచంద్ర నాటకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు,భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.











# కొన్నే గ్రామ విజయ డైరీ

## అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక...

రెండోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవం గా ఎన్నికైన ఎలుకట్టే శ్రీనివాస్ గౌడ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో విజయ డైరీ నూతన కమిటీ నియామకం సందర్భంగా విజయ డైరీ అధ్యక్షుడిగా రెండవసారి ఎలుకట్టే శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, రైతులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయ డైరీ గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎలుకట్టే శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మరోసారి అవకాశం కల్పించి ఎన్నిక ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు .పాల డైరీ లాభాలలో నడపడానికి, రైతులకు ఎలాంటి సమస్య రాకుండా చూస్తూ ఎలాంటి సమస్యల పరిష్కారానికి అయినా తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు గుత్తి సంపత్, మల్లె సురేష్ , మేకల స్వామి , పిట్టల కనకయ్య ,పసుల విట్టల్ ,కలకుంట్ల కృష్ణ గౌడ్ ,చెరుకు మల్లారెడ్డి , చల్ల రాజు చీర వేణు , కార్యదర్శిగా అంబాల నాగరాజు గౌడ్ ,టెస్టర్ గా బింగి మధు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు 50 వేల రూపాయలు అందించి రైతులను ఆదుకోవాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపు లేకపోవడం వలన చేతికొచ్చిన వరి పంటలు ఇప్పటికే 40 శాతం పంట పొలాలు ఎండిపోయాయని ఎండిపోయిన ప్రతి ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 16వ తేదీన స్టేషన్ఘన్పూర్ కు వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు ముందే జిల్లాలో ఉన్న చెరువుల కుంటలను నింపి రైతుల పంట పొలాలను ఆదుకోవాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు .సోమవారం రోజున జిల్లాలో ఎండిపోయిన వరి పంటల పరిశీలన సందర్భంగా పర్యటనకు బచ్చన్నపేటకు వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారికి సిపిఎం నాయకులు కార్యకర్తలు బాణ సంచాలు కాల్చి పువ్వులు చల్లి పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ద్వారా బచ్చన్నపేట మండలం చిన్న రామ చర్ల గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను సిపిఎం పార్టీ బృందం సందర్శించి పరిశీలించడం జరిగింది పంటల పరిశీలన అనంతరం పత్రిక విలేకరులతో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం రైతులు వేసిన వరి పంట బోరుబావులలో నీరు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు వేసిన వరి పంట పూర్తిగా ఎండిపోయి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గత రెండు మూడు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా పడకపోవడం మూలంగా చెరువులు కుంటలు నీరు లేక బోరుబావులలో నీరు అడుగంటిపోయి పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వ అధికారులకు ముందు చూపు లేక రైతుల పంటలు ఎండుపోతున్నాయి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లను నింపి వాటి ద్వారా చెరువులు కుంటల నింపి ఉంటే రైతులకు ఈ పరిస్థితి ఉండేది కాదని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే చెరువులు కుంటలు నింపకపోవడం మూలంగా రైతులు వేసిన పంటలు ఎండిపోవడం జరిగిందని అన్నారు. ఈ మండలంలో ఇప్పటికే సుమారు రెండు వేల ఎకరాలు పంటలు ఎండిపోయాయని దాదాపు ఎకరానికి రైతులు 30 వేల నుండి 50 వేల వరకు పెట్టుబడి కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు వేస్తే పూర్తిగా పంటలు ఎండిపోయి రైతులు అప్పులపాలు అవుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని వాగ్దానం ఇచ్చి 2 సంవత్సరాలు అవుతున్నా నేటికి హామీ నెరవేర్చాలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఈనెల 16 న స్టేషన్లు ఘనపురం పర్యటన లోపే ఎండిన పంటలను ప్రభుత్వ అధికారులు ఎనమరేషన్ చేసి దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులు కుంటలు నింపి మిగిలిన వరి పంటలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ ,జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య ,జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగు ప్రకాష్ మండల ఇంచార్జి సుంచు విజేందర్,సిపిఎం మండల కార్యదర్శిబెల్లంకొండ వెంకటేష్,మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి , మిన్నలాపురం ఎల్లయ్య అన్యబోయిన రాజు బైరగొని బలరాములు పర్వతం నరసింహులు తాడెం రాములు ఇంజ ఎల్లయ్య మన్నే లక్ష్మి కల్పన రామగళ్ళ అశోక్ గ్రామ శాఖ కార్యదర్శి సుధాకర్ బాల నర్సయ్య కనకయ్య అన్యబోయిన శ్రీనివాస్ నాగరాజు నరసింహస్వామి మల్లేశం గంగరబోయిన సమ్మయ్య మానే పల్లి నిర్మల గంగరబోయిన బుచ్చమ్మ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.